# జాగృతి 1


## రైతు ఉత్పత్తిదారుల సంస్థ

# పరిచయం మరియు ఆవశ్యకత



apmas

# సహకార సూత్రములు




స్వచ్ఛంద సభ్యత్వము
ఎఫ్.పి.ఓ
ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యులచే నియంత్రణ
మహాసభ
సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం
స్వయం ప్రతిపత్తి మరియు స్వతంత్రత
ఎఫ్.పి.ఓ
సహకార విద్య, శిక్షణ మరియు సమాచారం
సహకార సంఘముల మధ్య సహకారము
సహకార సంఘాలు
సామాజిక స్పృహ
ఆరోగ్య శిబిరం

# 1

# జాగృతి

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ
## పరిచయం మరియు ఆవశ్యకత

పాలకవర్గ సభ్యుల అవగాహన
కొరకు రూపొందించిన పుస్తకము



# జాగృతి

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ - పరిచయం మరియు ఆవశ్యకత

ప్రధమ ప్రచురణ – జులై 2019

వెల : రూ. 100

పున:ముద్రణ హక్కు ఏపిమాస్ కలిగి వున్నది. ఏపిమాస్ అంగీకారముతో, ఏపిమాస్ మరియు డి జి ఆర్ వి చిహ్నములతో ఈ పుస్తకమును ముద్రించుకొనవచ్చును.

ఈ పుస్తక ప్రతుల కొరకు ఏపిమాస్ ఫోన్ నంబర్‌కు ఫోన్ చెయ్యండి లేదా ఈ–మెయిల్ పంపండి.

### ప్రచురణ కర్త

apmas

మహిళా అభివృద్ధి సొసైటి (ఏపిమాస్)

ప్లాట్ నెం.11 & 12, హుడా కాలని, తానీషా నగర్,
మణికొండ, హైదరాబాదు-500089, తెలంగాణ, ఇండియా
ఫోన్ నెం. 08413-403118 / 403120
e-mail - info@apmas.org. Website - www.apmas.org

# తొలి పలుకులు

**భా**రతదేశంలో రైతులు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నప్పటికి, గత దశాబ్ద కాలంలో వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తున్నది. రైతులను సంఘటితపరచి, రైతుల శ్రేయస్సుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఓలు) ఏర్పాటు చేయడం అనేది విధాన నిర్ణేతలకు, ప్రోత్సాహకులకు అత్యంత ఆమోదయోగ్యమైన సంస్థాగత ప్రక్రియగా రూపొందింది. భారతదేశంలో వచ్చే ఐదేళ్ళలో రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి అనుసరించవలసిన తిరుగులేని వ్యూహం ఎఫ్ పి ఓ! దేశంలో ఇప్పటికే వివిధ సంస్థల ద్వారా దాదాపు 5000 ఎఫ్ పి ఓలు ఏర్పాటయ్యాయి, ఇంకా ఎన్నో ఏర్పాటు కానున్నాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో రైతులు దాదాపు 700 ఎఫ్ పి ఓలు ఏర్పాటు చేసుకున్నారు.

అయితే, ఎఫ్ పి ఓ ఉద్యమం ఇప్పటికీ ప్రారంభ దశను దాటలేదు. కారణం ఏమిటంటే, ఎఫ్ పి ఓల పాలకవర్గమునకు చాలా తక్కువ శిక్షణ అందటమే. ఫలితంగా వారు తమ ఎఫ్ పి ఓ ఆశయం (విజన్), వ్యాపార దృక్పథం, సామర్ధ్యాల విషయంలో తమ ప్రోత్సాహక సంస్థలపైనే ఆధారపడవలసి వస్తున్నది. మంచి శిక్షణ పొంది, అంకిత భావంతో, దృఢంగా వ్యవహరించే కార్యనిర్వాహక అధికారులు లేని లోటు ఎఫ్.పి.ఓలలో కనిపిస్తున్నది. ఎఫ్ పి ఓలు ఇంకా సుపరిపాలన, వ్యాపార నిర్వహణ, సమర్ధమైన వ్యవస్థలు, నిధుల అందుబాటు, మార్కెట్ సౌకర్యం, ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి అనేక ఇతర సవాళ్ళను కూడా ఎదుర్కోవలసి వస్తున్నది. వ్యవసాయ విలువ గొలుసు మరింత మెరుగుపడేలా తగినంతగా ప్రభావితం చేయగల సామర్ధ్యం ఎఫ్ పి ఓలకు ఇంకా సుదూరంగానే వున్నది.

ఎఫ్ పి ఓలు తమ సభ్యుల కోసం పని చెయ్యాలి. సభ్యులైలన రైతులకు అవసరమైన ముఖ్య సేవలను అందించి, వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, అంతేకాక ఎఫ్ పి ఓలు వ్యాపార సంస్థలుగా ఎదిగి విజయవంతంగా మనుగడ సాగించాలంటే, ఎఫ్ పి ఓల పాలకవర్గము వారి సంస్థలను సమర్ధంగా నిర్వహించగలిగే శక్తి సామర్థ్యాలను కలిగి వుండటం చాలా ముఖ్యము. ఎఫ్ పి ఓల పాలకవర్గానికి, సిబ్బందికి, సభ్యులకు కూడా నిరంతరం శిక్షణ సమకూర్చడం, మార్గదర్శనం చేయడం ఏపిమాస్‌కు అత్యంత ప్రాధాన్యాంశం. ఏపిమాస్ తన ఇంక్యుబేషన్ సెంటరు ద్వారా అనేక ఎఫ్ పి ఓల ఏర్పాటును స్వయంగా ప్రోత్సహించడంతో పాటు, ఇతర ప్రోత్సాహక సంస్థలు ఏర్పాటు చేసిన ఎఫ్ పి ఓలు వ్యవసాయిక విలువ గొలుసు మెరుగుదలకు తగిన చర్యలు తీసుకునే విధంగా మార్గదర్శకత్వం వహిస్తున్నది.

స్వయం నియంత్రణ ఉద్యమములో భాగముగా స్వయం సహాయక సంఘాలకు మరియు సమాఖ్యలకు తమంతట తామే నేర్చుకొనుటకు కరదీపికలను ఏపిమాస్ రూపొందించింది. ఈ కరదీపికలు రూపొందించటములో,

శిక్షణలో అపారమైన అనుభవం కలిగిన శ్రీ మధుమూర్తి, శ్రీమతి రామలక్ష్మి నాయకత్వంలో ఏపిమాస్ బృందం, రిసోర్స్ సంస్థలు, భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు, శిక్షణా సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధుల సహకారంతో ఎఫ్ పి ఓల పాలకవర్గ సభ్యుల కోసం సులువుగా అవగాహన పొందగలిగే పుస్తక మాలికలను తయారుచేసింది. ఇవి : ఎఫ్ పి ఓ ఆవశ్యకత, ప్రాముఖ్యం, సంస్థాగత స్వరూపం మరియు రూపకల్పన, సభ్యత్వం, నాయకత్వం, పాలన, యాజమాన్యం, చట్టబద్ధత, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదకత పెంపుదల, సామూహిక మార్కెటింగ్ (పెట్టుబడులు, ఉత్పత్తులు), వ్యవసాయ సేవల కేంద్రం నిర్వహణ, ఖాతాల నిర్వహణ, ఆర్థిక నిర్వహణ అనే అంశాలకు సంబంధించినవి.

ఎఫ్ పి ఓ అనేది శాశ్వతంగా కొనసాగే స్వయం నిర్ణయాధికారం గల ప్రజాస్వామ్య సంస్థ. ఎఫ్ పి ఓ పాలకవర్గమునకు, పదాధికారులకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతాయి, పాలకవర్గ సభ్యులు మారుతూ ఉంటారు. అందువల్ల ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులకు సామర్థ్యాల పెంపుదల అవసరము ఎప్పుడూ ఉంటుంది. ఎఫ్ పి ఓలు సమర్ధ నిర్వహణతో తమ సభ్యులకు సేవలు అందించడానికి ఈ పుస్తక మాలిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నదని మా గట్టి నమ్మకం. ఈ పుస్తక మాలిక ద్వారా ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులు తమ అవగాహనను పెంపొందించుకునేలా ఎఫ్ పి ఓల ప్రోత్సాహక సంస్థలు వారికి తగిన తోడ్పాటు అందించాలి. ఎఫ్ పి ఓలు స్వయం నిర్వహణతో, సమర్థంగా పని చేసే వ్యాపార సంస్థలుగా ఎదిగే విధంగా వాటికి తగిన మార్గదర్శకత్వం వహించడం కోసం ఎఫ్ పి ఓల ప్రోత్సాహక సంస్థలు, ఇతర భాగస్వాములు కూడా ఈ పుస్తక మాలికను ఉపయోగించుకోవచ్చు. ఈ పుస్తక మాలికను తెలుగులో, ఆంగ్లంలో తీసుకువచ్చే బాధ్యతను ఏపిమాస్ చేపట్టింది. అవసరానికి అనుగుణంగా ఈ పుస్తక మాలికను ఇతర భారతీయ భాషలలోకి తగిన రీతిలో అనువదించే బాధ్యతను రిసోర్స్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్, శిక్షణా సంస్థలు వహించవలసి ఉంటుంది. అటువంటి ఏ ప్రయత్నానికైనా ఏపిమాస్ తప్పక తన తోడ్పాటును అందిస్తుంది. ప్రతిస్పందనల కోసం నిరీక్షిస్తుంటాము.

అభినందనలతో

**సి ఎస్ రెడ్డి**

వ్యవస్థాపకులు మరిము ముఖ్య కార్యనిర్వహణాధికారి

ఏపిమాస్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ఈ పుస్తకము గురించి | | 6 |
| పదకోశం | | 8 |
| పూర్వ పరీక్ష | | 10 |
| 1. | వ్యవసాయ పరిస్థితి మరియు సమిష్టి కృషి ఆవశ్యకత | 11 |
| 2. | రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఓలు) – అర్థము & పాటించవలసిన విలువలు, సహకార సూత్రములు / పరస్పర సహాయక సూత్రములు | 20 |
| 3. | ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్–ఆవశ్యకత మరియు ప్రాధాన్యత | 41 |
| 4. | ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణములు | 46 |
| ముగింపు పరీక్ష | | 55 |

# ఈ పుస్తకము గురించి

**పాలకవర్గ సభ్యుల అవగాహన పుస్తకముల మాలిక**

1. **జాగృతి – రైతు ఉత్పత్తిదారుల సంస్థల పరిచయం మరియు ఆవశ్యకత**
2. పరికల్పన – రైతు ఉత్పత్తిదారుల సంస్థల సంస్థాగత స్వరూపం మరియు రూపకల్పన
3. వినిమయ – రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం
4. ప్రేరణ – రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పరిపాలన
5. సమర్ధన – రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్వహణ
6. సుధర్మ – రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో చట్టపరమైన నిబంధనలు
7. వ్యాపార ప్రణాళిక
8. అకౌంటింగ్ మరియు ఆర్థిక వనరుల నిర్వహణ
9. పంట సరఫరా గొలుసు నిర్వహణ సరఫరా
10. మార్కెటింగ్
11. వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల సేవలు
12. నాయకత్వం

### ఈ పుస్తకము గురించి ...

రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ) పాలకవర్గ సభ్యులకు అవగాహన కలిగించుటకు రూపొందించిన పుస్తకములలో "రైతు ఉత్పత్తి దారుల సంస్థ – పరిచయము మరియు ఆవశ్యకత" అనే పుస్తకము మొదటిది. ఈ పుస్తకము ఎఫ్.పి.ఓను అర్థం చేసుకొనడానికి కావలసిన అవగాహన కల్పించి తద్వారా సమర్ధ వంతముగా వాటిని నిర్వహించటలో పాలకవర్గ సభ్యుల సామర్థ్యము పెంచుటకు సహకరిస్తుంది.

### ఈ పుస్తకం ఉద్దేశ్యము

ఎఫ్.పి.ఓను తన సభ్యుల ప్రయోజనము కొరకు పని చేసే సమర్ధవంతమైన సంస్థగా నడిపించుటకు, పాలకవర్గమునకు కావలసిన అవగాహన, జ్ఞానమును కలిగించి, వారు తమ బాధ్యతలను సమర్ధవంతముగా నిర్వహించుటకు సహకరించటమే ఈ పుస్తకము ఉద్దేశ్యము.

### ఈ పుస్తకము ఎవరి కొరకు ?

ఎఫ్.పి.ఓ కార్యక్రమముల నిర్వహణలో కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉన్న పాలకవర్గ సభ్యుల కొరకు ఈ పుస్తకము రూపొందించబడినది.

## లక్ష్యాలు

లక్ష్యములు: పాలకవర్గ సభ్యులు ఈ పుస్తకము ద్వారా

- సమిష్టి కృషి ఆవశ్యకత, ఎఫ్.పి.ఓ అర్థము మరియు ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణములను అర్థం చేసుకుంటారు.
- ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ ఆవశ్యకత మరియు రిజిస్ట్రేషన్‌కు అనుకూలమైన వివిధ చట్టముల గురించి తెలుసుకుంటారు.
- ఎఫ్.పి.ఓ అనుసరించవలసిన విలువలు మరియు సహకార సూత్రములు / పరస్పర సహాయ సూత్రాల గురించి అవగాహన పొందుతారు.

## ఈ పుస్తక స్వరూపం మరియు విషయాంశములు

ఈ పుస్తకము వ్యవసాయములోని అవరోధములను అధిగమించటానికి సమిష్టి కృషి ఆవశ్యకత, సమిష్టి కృషి చేయటానికి ఎఫ్.పి.ఓ తగిన సంస్థ అని చర్చించటము జరుగుతుంది. తరువాత ఎఫ్.పి.ఓ అర్థం మరియు లక్షణముల గురించి చర్చించటము జరుగుతుంది. చివరగా ఈ పుస్తకములో ఎఫ్.పి.ఓలు అనుసరించవలసిన విలువలు, సహకార సూత్రాలు / పరస్పర సహాయ సూత్రాలు గురించి వివరించటము జరుగుతుంది.

## ఏ విధముగా ఉపయోగించుకోవాలి ?

పాలకవర్గ సభ్యులు ఈ పుస్తకమును తమంతట తాము చదువుకుని నేర్చుకొనవచ్చు లేదా బయట వ్యక్తుల సహకారముతో నేర్చుకోవచ్చు. ఈ పుస్తకములో అంశములకు సంబందించి కొన్ని పోస్టర్లను కూడా ఈ పుస్తకముతో పాటు ఇవ్వటము జరిగినది. ఈ పోస్టర్లను అందరూ చూసి నేర్చుకోగల స్థలములో ప్రదర్శించవచ్చు.

మీరు ఈ పుస్తకములోని విషయాంశములను ఉత్సాహముతో నేర్చుకొని, మీ ఎఫ్.పి.ఓను శక్తివంతముగా మరియు సమర్థవంతముగా నిర్వహించగలరని ఆశిస్తున్నాము.

# పదకోశం

| | |
|---|---|
| ఎఫ్.పి.ఓ | - తమ ఆర్థిక మరియు సాంఘిక అవసరాలను తీర్చుకునే నిమిత్తం, కొంతమంది రైతులు స్వచ్ఛందంగా కలిసి ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర ప్రతిపత్తి, స్వయం నిర్ణయాధికారముతో నడిచే ప్రైవేటు వ్యాపార సంస్థ |
| యన్.జి.ఓ | - స్వచ్ఛంద సంస్థ / ప్రోత్సాహక సంస్థ |
| ఏ.పి.మాస్ | - మహిళా అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ |
| బైలాలు/ఉపవిధులు/ నిబంధనావళి | - ఎఫ్.పి.ఓ ప్రారంభములో సభ్యులు తయారు చేసుకున్న షరతులు మరియు ఎఫ్.పి.ఓ రిజిస్టరు కాబడిన చట్టముననుసరించి, ఆయా సమయములందు మార్పు చేసిన ఎఫ్.పి.ఓ నిబంధనావళి |
| పాన్ (PAN) | - పర్మెనెంట్ ఎకౌంటు నెంబర్ |
| బోర్డు/ పాలకవర్గము | - ఎఫ్.పి.ఓ యొక్క డైరెక్టర్ల బోర్డు అని అర్థము |
| బోర్డు సభ్యులు/ పాలకవర్గ సభ్యులు | - ఎఫ్.పి.ఓ కార్యక్రమములను నిరంతరము నడిపించడానికి మహాసభచే ఎన్నిక చేయబడిన వారిని పాలకవర్గము అంటారు. పాలకవర్గమునకు ఎన్నికైన సభ్యులను పాలకవర్గ సభ్యులు అంటారు. |
| మహాసభ | - ఎఫ్.పి.ఓలోని సభ్యులు అందరిని కలిపి మహాసభ అంటారు. |
| వాటాధనము | - ఎఫ్.పి.ఓ వ్యాపార కార్యకలాపాలకు సభ్యుల పెట్టుబడి |
| ఓటు | - ఏదైనా విషయంపై మన అభిప్రాయములను నిర్ణయమును తెలుపుట |

ప్రజాస్వామ్యము – ప్రతి వ్యక్తికి సమానమైన విలువ మరియు హక్కు వుండే నిర్వహణ పద్ధతి

స్వతంత్ర ప్రతిపత్తి – ఎఫ్.పి.ఓ ఆర్థికముగా మరియు నిర్వహణ పరముగా ఇతరులపై ఆధారపడని సంస్థ అని అర్థం

ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ – కంపెనీ ఉద్దేశ్యము కంపెనీ నిర్వహణకు సంబంధించిన నియంత్రణలను వివరించే పత్రాలు, సంస్థలో ఏ పనిని ఏ విధముగా పూర్తి చెయ్యాలి అన్నది వివరముగా ఈ పత్రాలలో వివరించి వుంటుంది. ఉదా: డైరెక్టర్లను ఏ విధముగా ఎంపిక / నియామకము చెయ్యాలి, నిధులకు సంబంధించిన రికార్డులను ఏ విధముగా నిర్వహించాలి అన్నది కూడా ఈ పత్రాలలో వుంటుంది.

కంపెనీల చట్టం 2013 – కంపెనీల రిజిస్ట్రేషను, కంపెనీ బాధ్యతలను డైరెక్టర్లను, కంపెనీ మూసివేతను నియంత్రించుటకు పార్లమెంటుచే చేయబడిన శాసనము.

పరస్పర సహాయక సహకార సంఘముల చట్టం, 1995 (మ్యాక్స్)

– ఎఫ్.పి.ఓలకు సంబంధించిన వివిధ అంశములపై విధాన మండలిచే చేయబడిన శాసనము.

# పూర్వ పరీక్ష

ఇంతకు మునుపు వివరించిన విధముగా ఈ పుస్తకము 'ఎఫ్.పి.ఒ' పరిచయం మరియు ఆవశ్యకత గురించి తెలియజేస్తుంది.

మీ కొరకు ఈ పుస్తకములోని విషయాంశముపై కొన్ని ప్రశ్నలు దిగువ ఇవ్వబడినవి. వీటికి మీ అంతట మీరు జవాబు ఇచ్చి ఈ ప్రశ్నల పట్ల మీకు గల ప్రస్తుత అవగాహనను మీరు సమీక్ష చేసుకొని తరువాత ఈ పుస్తకం నుంచి మరింత తెలుసుకోవడమే ఈ పరీక్ష ఉద్దేశ్యం.

1. రైతుల సమిష్టి కృషితో పనులు చేపట్టవలసిన అవసరము ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) అంటే ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. ఎఫ్.పి.ఓ.లో ఎవరికి యాజమాన్య హక్కు ఉంటుంది?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

4. నిబంధనావళి (బైలాలు) అంటే అర్థం ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

# 1

# వ్యవసాయ పరిస్థితి మరియు సమిష్టి కృషి ఆవశ్యకత

## ఉద్దేశ్యం



**పాలకవర్గ సభ్యులు సమిష్టి కృషి అవసరం గుర్తిస్తారు.**

**సమిష్టి కృషి వలన ప్రయోజనములను పాలకవర్గసభ్యులు తెలుసుకుంటారు**

## విషయాంశములు

1. వ్యవసాయములో ఎదురయ్యే ప్రతిబంధకములు మరియు సమిష్టి కృషి ఆవశ్యకత
2. సమిష్టి స్థాయిలో కార్యక్రమములు
3. సమష్టి కృషికి తగిన సంస్థ



**శ్యాం** నరసాపూర్ గ్రామములో ఒక చిన్నరైతు. అతనికి రెండు ఎకరాల భూమి మరియు ఒక బర్రె వున్నాయి. అతనికి ఇద్దరు బడికి వెళ్ళే పిల్లలు వున్నారు. శ్యాం మరియు అతని భార్య లక్ష్మి వారి వ్యవసాయపనే కాకుండా, ఇతరుల పొలములో కూడా పనిచేస్తారు.

శ్యాం భూమికి నీటి సదుపాయం లేనందున వారు వర్షాధారిత సాగుపై ఆధారపడి ఉన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో విత్తన వ్యాపారుల సలహాపై అధిక దిగుబడి కోసం కందుల విత్తనమును, ఎక్కువ డబ్బుపెట్టుకొని పంట వేయటము జరిగింది.



apmas


కానీ మొత్తంమీద సగం విత్తనములు మాత్రమే మొలకెత్తాయి. శ్యాంకు అవగాహన లేకపోవడం మరియు ఇతర రైతుల ప్రభావము వలన, అధిక మోతాదులో రసాయనిక ఎరువులను ఉపయోగించడంతో, పంట ఖర్చు ఎక్కువ అయినది. యంత్ర సామాగ్రి అందుబాటులో లేకపోవడం మరియు ఇతర పొలములలో పని భారము వలన సమయానికి కలుపు తీయలేకపోయారు. దీనివలన దిగుబడి తగ్గినది. మరోవైపు ఒక్కసారిగా అధిక పంట వచ్చినందువలన మార్కెట్‌లో పంట ధర కూడా పడిపోయింది. ఈ పరిస్థితిలో శ్యాం మరియు లక్ష్మి వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఏమిచెయ్యాలో తెలియని అయోమయములో పడ్డారు.

మనము కూడా మన వ్యవసాయంలో ఇటువంటి అవరోధాలను ఎదుర్కొంటున్నామా? దీనికి మనము ఏమి చేయగలము?

శ్యాం ఏవిధముగా తన వ్యవసాయ ఇబ్బందులను అధిగమించడానికి ప్రయత్నిస్తాడో ఇప్పుడు మనం చూద్దాం.

ఒకరోజు వికాస అనే స్వచ్ఛంద సంస్థ నరసాపూర్ గ్రామానికి వచ్చి అక్కడి రైతులతో వ్యవసాయ స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చ ప్రారంభించినది. వికాస సంస్థ ప్రతినిధులు ఆసక్తి కలిగిన రైతులతో సమావేశం నిర్వహించారు. రామయ్య, శ్యాం స్నేహితులలో ఒకడైన రామయ్య శ్యామును సమావేశంలో పాల్గొనమని కోరగా అతను కూడా పాల్గొన్నాడు. ఈ సమావేశములో ఎటువంటి చర్చలు జరిగాయో చూద్దాము.

నరసాపూర్ మరియు పరిసర ప్రాంతములనుండి 55 మంది రైతులు గ్రామపంచాయితీ వద్ద వికాస సంస్థ ఏర్పాటుచేసిన సమావేశములో పాల్గొన్నారు. శ్రీమతి సరస్వతి వికాస సంస్థ ప్రతినిధి. ఈమె వికాస సంస్థ కార్యకర్తగా ఇదివరకే అందరికి తెలిసినవారు. శ్రీమతి సరస్వతి, రైతులకు స్వాగతం పలికి, పరిచయము అయిన తరువాత రైతులను ఉద్దేశించి "రైతులుగా మనము మన పొలములో పగలు రాత్రి కష్టపడి పనిచేస్తూ మన కుటుంబం మరియు ఇతరులను పోషిస్తూ ఉంటాం. మన పంట విషయానికి వచ్చినపుడు మనం ఎంతో జాగ్రత్తలు తీసుకుంటాం. మనం చేసే వ్యవసాయం మన జీవనోపాధి, అంతేకాక మనం పండించే పంటే మనకు ఆహారం, దాణా మరియు ఇంధనముగా ఉపయోగపడుతున్నది. వ్యవసాయం మన దేశానికి వెన్నెముక, కనుక ఈ ప్రపంచములోని అతి ముఖ్యమైన వాళ్ళలో మనమూ ఒకరము" అని మొదలు పెట్టడం జరిగింది.





తరువాత సరస్వతి గారు “మనం పంట సాగు కొరకు కేవలం వర్షపాతం మీదే ఆధారపడే వంగడాలే కాకుండా, పంట సాగులో ఇబ్బందులను తట్టుకొని నిలబడే వంగడాలు అభివృద్ధి చేసుకొనే దిశగా ప్రయత్నం చేస్తున్నా, ఇంకా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని” తెలియజేసారు. ఆమె, రైతులను తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న మూడు ముఖ్యమైన అవరోధాలను చెప్పవలసిందిగా కోరినారు. అలాగే వ్యవసాయములో సాధించిన ముఖ్య విజయాలను కూడా తెలపవలసినదిగా కోరారు.

| **మన ప్రాంతంలో వ్యవసాయంలో ఎదుర్కొంటున్న అవరోధాలు** | **వ్యవసాయంలో విజయవంతమైన అంశాలు** |
|---|---|
| .......................................... | .......................................... |
| .......................................... | .......................................... |
| .......................................... | .......................................... |

పై చర్చలతో రైతులు వ్యక్తిగతముగా వ్యవసాయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధముగా కొన్ని విజయవంతమైన అంశాలు మరియు అవకాశములు కూడా వున్నట్లు తెలుసుకొనడం జరిగినది.

తరువాత సరస్వతిగారు రైతులు వ్యవసాయములోని ఇబ్బందులను కేవలం వ్యక్తిగతముగా ఎదుర్కొనగలమా? అని ప్రశ్నించగా అందరూ సాధ్యం కాదని తెలియజేసారు. అప్పుడు సరస్వతిగారు వ్యవసాయ ఇబ్బందులను రైతులు సమిష్టిగా కృషి చేసి అధిగమించవచ్చునని చిత్రం 1 పోస్టరు చూపిస్తూ వివరించటము జరిగినది.

**చిత్రం 1: కలిసికట్టుగా చేయగలిగే కార్యక్రమములు**





ఈ చర్చల ద్వారా రైతులు పైన పేర్కొన్న కార్యక్రమములు సమిష్టి కృషి ద్వారా చేపట్టవచ్చునని రూఢీ చేసుకున్నారు. తరువాత సరస్వతిగారు రైతులను ఉద్దేశించి సమిష్టి కృషిలో చేపట్టిన కార్యక్రమముల ద్వారా కలిగే ప్రయోజనములను వివరించవలసిందిగా కోరారు.

.............................................................................................................


తరువాత చిత్రం 2 (పోస్టరు) చూపిస్తూ చర్చించటము జరిగినది.

### చిత్రం 2 : వ్యక్తిగతంగా ఇబ్బందులు మరియు సమిష్టి కృషి ప్రయోజనములు

## వ్యక్తిగతంగా ఇబ్బందులు




## సమిష్టి కృషి ప్రయోజనములు



చివరగా మన సమిష్టి కృషితో తక్కువ ఖర్చుతో మరిన్ని సేవలు పొందటానికి అవకాశము వుంటుంది. దీనివలన ఉత్పత్తి అవసరాల (విత్తనములు, మందులు మొ॥) ఖర్చును తగ్గించి కొనుగోలు మరియు బేరసారాలు ఆడే శక్తి పెరుగుతుంది అని సరస్వతిగారు వివరించారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలు - సమిష్టి కృషికి అనుగుణమైన సంస్థ

సమావేశములో ఆసక్తిగా వింటున్న సుదర్శన్ అనే రైతు సమిష్టి కృషిని చేపట్టడానికి మార్గములు ఏమిటి? అని ప్రశ్నించారు. సరస్వతిగారు ఇది చాలా మంచి ప్రశ్న అని క్రింద విధముగా వివరించారు.

ఇంతకుముందు పేర్కొన్నట్లు సమిష్టికృషితో కావలసిన కార్యక్రమములు చేపట్టడానికి, అధికారిక మరియు చట్టబద్ధమైన సంస్థ అవసరం. దీనికొరకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) అనేది సరైన మరియు సమర్ధవంతమైన సంస్థ అని తెలియచేసినారు.

శ్రీమతి సరస్వతి ఇంకా ఈ విధముగా వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ మన రైతుల స్వంత సంస్థ, దానికి రైతులే యజమానులు, ఈ సంస్థ రైతులచే నియంత్రించబడుతూ, వారిచే నిర్వహించబడే సంస్థ. రైతు ఉత్పత్తిదారుల సంస్థ తన సభ్యులకు విత్తనములు మొదలు, పంట దిగుబడి వరకు అనేక సేవలను అందించవచ్చు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సహకార సూత్రములపై ఆధారపడి, వ్యాపార దృక్పధం కలిగి వుండాలి. రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యుల సంక్షేమమును, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన ఉత్పత్తి అవసరములు (విత్తనములు, ఎరువులు, యంత్రాలు మొదలగునవి) అందించుట, మెరుగైన ఉత్పత్తులకు కావలసిన నైపుణ్యము అందుబాటు, సంసాధన, మార్కెటింగ్ సౌకర్యములు కల్పించాలి.

చివరగా శ్రీమతి సరస్వతిగారు రైతులను "మీరు ఏమి అనుకుంటున్నారు? మీరు రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేయదలచారా?" అని అడగడం జరిగినది.

సమావేశంలో పాల్గొన్న 55 మంది రైతులలో 30 మంది రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పడటానికి సంసిద్ధమవగా, మిగిలిన రైతులు నిర్ణయం తీసుకొనడానికి మరికొంత సమయం

కావాలని తెలిపారు. తరువాత సరస్వతిగారు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) గా ఏర్పడదలచిన రైతులకు, ఎఫ్.పి.ఓ అంటే ఏమిటి, ఎఫ్.పి.ఓ. కీలక లక్షణములు మరియు సభ్యత్వము గురించి చర్చించడానికి మరొకసారి సమావేశం కావాలని తెలియజేసారు. శ్రీమతి సరస్వతి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

ఆసక్తి కలిగిన కొంతమంది రైతులు ఇతర రైతులకు అవగాహన కలిగించి ఎఫ్.పి.ఓలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించారు. అంతేకాక వారు వికాస సంస్థ సహకారముతో వాడవాడలందు అవగాహనా సమావేశములను ఏర్పాటుచేసి రైతులకు కరపత్రములను పంపిణీ చేసారు. తనతోటి రైతుల ప్రోత్సాహంతో శ్యాం కూడా ఎఫ్.పి.ఓలో సభ్యుడుగా చేరినాడు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుకై రైతు సోదర సోదరీమణులకు విజ్ఞప్తి

రైతులు వ్యవసాయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనేది మనందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు గిట్టుబాటు ధర లభించకపోవడం, సాగు వ్యయం పెరిగిపోవడం, వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేయడానికి, వాటి విలువను పెంపొందించాడనికి కావలసిన మౌలిక వసతులు తగినంతగా లేకపోవడం, సమీకృత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, యువతకు వ్యవసాయంపై ఆసక్తి కొరవడడం మొదలైన ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి లోటుపాట్ల కారణంగా పంట దిగుబడి తగినంతగా రాక రైతులకు ఆదాయం తగ్గుతున్నది మరియు వ్యవసాయ ఉత్పత్తులకు వినియోగదారులు చెల్లించే ధరలో స్వల్ప భాగం మాత్రమే రైతులకు లభిస్తున్నది.

అయితే, మరో వైపు నాణ్యమైన ఆహార పదార్థాలకు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ ఎక్కువవుతూ, వాటికి వినియోగదారులు చెల్లించవలసిన ధరలు ఎంతగానో పెరిగిపోతున్నాయి. వ్యవసాయంలో ఎదురవుతున్న ఎటువంటి ఇబ్బందులను అధిగమించడానికి, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొనడానికి, రైతులు సంఘటితంగా వివిధ కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని మీ ప్రదేశంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్, ఎఫ్.పి.ఓ) ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. రైతులు సమిష్టి చర్యకు, ఎఫ్.పి.ఓలు చాలా అనుగుణమైన సంస్థలు, ఎఫ్.పి.ఓల ద్వారా రైతులు వివిధ కార్యక్రమాలైన విత్తనములు, ఫైనాన్స్, విలువ జోడింపు, మార్కెటింగ్ మొదలైనవాటిని తమంతకు తామే సమిష్టిగా చేపట్టగలరు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ అంటే ...?

రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) ఒక స్వయంప్రతిపత్తి కలిగిన, చట్టపరంగా నమోదు కాబడిన రైతుల ఆదాయాన్ని పెంచే, రైతులే నిర్మించుకున్న వ్యాపార సంస్థ. మీ ఎఫ్.పి.ఓ లో కేవలం మీ గ్రామాలలోని రైతులే సభ్యులుగా ఉంటారు. అంటే ఎఫ్.పి.ఓ యాజమాన్యం మరియు నియంత్రణ అందులో స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకొన్న రైతులచే జరుపబడుతుంది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉద్దేశ్యం

- రైతులకు అధిక దిగుబడిని అందించడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం కలిగించడం
- రైతులకు విలువ జోడింపు కార్యక్రమంలో సహాయపడటంతో పాటు అనేక వ్యవస్థాగత సంస్థలతో అనుసంధానం చేసి సమన్వయం చేయడం.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థ వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు**

1. రైతులు పండించే పంటల ఉత్పత్తికి కావలసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సేంద్రియ పదార్థాలు సరసమైన ధరకు, సరైన సమయానికి రైతులకు అందుతాయి.
2. సమగ్ర సస్య రక్షణ విధానాలను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, రైతుల ఆదాయము పెరుగును.
3. రైతులకు కావలసిన నూతన వ్యవసాయ పరికరాలను, యంత్రాలను అందుబాటులో ఉంటాయి.
4. వివిధ రకాల శిక్షణలు, క్షేత్ర సందర్శనలు, ఇతర కార్యక్రమాల ద్వారా రైతులకు వివిధ సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై సరైన అవగాహన కలుగుతుంది.
5. పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయం ఉంటుంది.
6. పండించిన పంటలకు రవాణా, ఉత్పత్తి నిల్వ చేయడం, విలువ జోడింపు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

**ఎలా ముందుకు వెళ్దాం?**

కాబట్టి రైతు సోదర, సోదరీమణులారా, మీ ఎఫ్.పి.ఓలో వాటాధనం మరియు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరండి ఎఫ్.పి.ఓ లో సభ్యులుగా చేరిన తరువాత, మీరు క్రమం తప్పకుండా సంస్థ మహాసభ సమావేశాలకు (ప్రతి ఆరు నెలలకు ఒకసారి) హాజరుకావడం, శిక్షణలు/ అవగాహన కార్యక్రమాలకు హాజరు కావడం మరియు ప్రతి సంవత్సరం ఎఫ్.పి.ఓతో కనీస నిర్ణీత (ఎఫ్.పి.ఓ బైలాలు/ ఉపవిధులను అనుసరించి) వ్యాపార లావాదేవీలు జరపడం మొదలైనవి పాటించవలెను.

మనకోసం, మన తోటి రైతుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేద్దాం. మన తరువాత తరాలకు దారిచూపుదాం. మీ ఎఫ్.పి.ఓ ద్వారా మీ వ్యవసాయాన్ని మీ చేతులలోకి తీసుకొని మీ కుటుంబాలకు లాభదాయకముగా మలచుకోండి.

**రండి! మార్పు దిశగా పయనిద్దాం!!**

# 2

# రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఓలు) - అర్థం & పాటించవలసిన విలువలు, సహకార సూత్రములు/ పరస్పర సహాయక సూత్రములు

## ఉద్దేశ్యం



**పాలకవర్గ సభ్యులు ఎఫ్.పి.ఓ అర్థం, పాటించవలసిన విలువలు, సహకార సూత్రాలు/ పరస్పర సహాయక సూత్రములపై అవగాహన పొందుతారు**

## విషయాంశములు

1. ఎఫ్.పి.ఓ అర్థం
2. ఎఫ్.పి.ఓ విలువలు మరియు సూత్రములు

**వి**కాస సంస్థ ఆ పరిసరాలలోని అన్ని గ్రామములలో ఆసక్తి కలిగిన రైతులతో మండలస్థాయిలో శిక్షణను నిర్వహించినది. నర్సాపూర్ నుండి శ్యాం, రామయ్య మరియు సుదర్శన్ కూడా శిక్షణలో పాల్గొన్నారు. వారిద్దరూ ఇంకనూ సందిగ్ధములో ఉన్నప్పటికీ, ఇతర గ్రామముల నుండి వచ్చిన రైతులను చూసి ఉత్సాహపడి, సదస్సులో జరిగే చర్చలపై ఆసక్తితో వున్నారు.

వికాస సంస్థ కార్యకర్తలు మొదటగా గ్రామములలో జరిగిన అవగాహనా సమావేశములలో ప్రస్తావించబడిన అంశములతో చర్చను ప్రారంభించారు. వ్యవసాయానికి ఉన్న అవరోధాలు మరియు అవకాశములు, అవరోధాలను అధిగమించడానికి సమిష్టి కృషి ఆవశ్యకత మరియు ఎఫ్.పి.ఓ.ఏర్పాటులో చేపట్టే వివిధ కార్యక్రమములు మొదలైనవి చర్చించారు. తరువాత వారు ఎఫ్.పి.ఓ. అర్థం మరియు కీలక లక్షణముల గురించి చర్చించుట ప్రారంభించారు. కార్యకర్తలు అదే జిల్లాలోని వేరే మండలాలలో వున్న తాము ప్రోత్సహించిన భూమాత రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఉదాహరణగా ఉపయోగించుకున్నారు.

## భూమాత రైతు ఉత్పత్తిదారుల సంస్థ

భూమాత ఎఫ్.పి.ఓ తొమ్మిది నెలల క్రిందట మండలస్థాయి సంస్థగా రిజిస్టర్డ్ చేయబడినది. సుమారు 500 మంది చిన్న సన్నకారు రైతులు ఈ ఎఫ్.పి.ఓ లో వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరారు. ఈ ఎఫ్.పి.ఓ యాజమాన్యం ఈ 500 మంది సభ్యుల ఆధీనములో ఉంటుంది. ఈ 500 మందిలో అధికముగా 400 మంది మొదటి మహాసభ సమావేశములో పాల్గొని, చురుకుగా తమ పాలకవర్గ సభ్యులను ప్రజాస్వామ్య బద్దముగా ఎన్నుకున్నారు. అలాగే ఉపవిధులను (బైలా) ధృవీకరించారు మరియు రాబోయే సంవత్సరమునకు ప్రణాళికను కూడా తయారుచేసుకున్నారు. ఈ ప్రణాళికలో సభ్యులకు నాణ్యమైన విత్తనములను అందజేయడం మరియు సభ్యుల ఉత్పత్తులను సమిష్టిగా మార్కెటింగ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నవి. ఎందుకంటే ఇవి అందరి సభ్యులకు చాలా సమస్యలు తగ్గించే అవసరములు కావడమే.

భూమాత ఎఫ్.పి.ఓ వారు తమ కార్యాలయములో లెక్కల పుస్తకములు, కంప్యూటర్, టెలిఫోన్ మరియు ఫర్నిచర్ ఏర్పాటు చేసుకున్నారు. ఎఫ్.పి.ఓ తన కార్యక్రమముల నిర్వహణకు ఒక మేనేజరును కూడా నియమించినది, అంతేకాక ఎఫ్.పి.ఓ ఆదాయపన్ను కొరకు పర్మినెంట్ ఎకౌంటు నెంబర్ (పి.ఎ.ఎన్) మరియు వాణిజ్య పన్నుల కొరకు వస్తు సేవల పన్ను నెంబర్‌ను (జి.ఎస్.టి) తమ పేరన పొందినది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ, అర్థం

పైన ఉదహరించిన భూమాత ఎఫ్.పి.ఓ వివరాల నుండి "రైతు ఉత్పత్తిదారుల సంస్థ అంటే ఏమిటి? ఏ ఉద్దేశ్యముతో పని చెయ్యాలి?" అని వికాస కార్యకర్తలు అడగటము జరిగినది. దీనికి సభ్యుల నుండి క్రింది విధముగా సమాధానం రావడం జరిగింది.

ఎఫ్.పి.ఓ అంటే సభ్యుల యాజమాన్యంతో, సభ్యులచే నియంత్రించబడి మరియు సభ్యులతో నిర్వహించబడే చట్టబద్ధమైన సంస్థ అని అర్థం అవుతున్నది. తమ సభ్యుల ప్రధాన అవసరములను నెరవేర్చడమే ఎఫ్.పి.ఓ ముఖ్య ఉద్దేశ్యం. సభ్యుల నుండి వచ్చిన సమాధానములని క్రోడీకరిస్తూ కార్యకర్తలు ఈవిధముగా వివరించారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనేది రైతులు తమ ఉమ్మడి అవసరములను తీర్చుకొనుటకు స్వచ్ఛందముగా, స్వతంత్రముగా ఏర్పాటు చేసుకున్న సంస్థ. ఇది ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రించబడే, స్వయం ప్రతిపత్తిగల ఒక వ్యాపార సంస్థ. సభ్యుల ప్రయోజనములను దృష్టిలో పెట్టుకుని, పరస్పర ప్రయోజనముతో ఏర్పాటు చేసుకున్న సంస్థ ఎఫ్.పి.ఓ.

క్లుప్తంగా చెప్పాలంటే ఎఫ్.పి.ఓ ఒక ప్రత్యేక సంస్థ. ఎందుకంటే ఎఫ్.పి.ఓలో

- సభ్యులే యజమానులు
- సభ్యులే వినియోగదారులు
- సంస్థను వినియోగదారులే నియంత్రిస్తారు
- వినియోగదారులే సంస్థ నుండి ప్రయోజనాలు పొందుతారు.

అని వికాస సంస్థ కార్యకర్త వివరించటం జరిగినది. తరువాత మన సంస్థ పాటించవలసిన సహకార విలువలు మరియు సూత్రముల గురించి ఇప్పుడు చర్చించుకుందామని" వికాస సంస్థ ప్రతినిధి తెలపటం జరిగింది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలో విలువలు మరియు సూత్రములు


సహకార విలువలు, సూత్రములు ఎఫ్.పి.ఓలకు పునాది వంటివి. ఏ ఎఫ్.పి.ఓ అయితే సహకార విలువలు, మరియు సూత్రములను పాటిస్తుందో ఆ ఎఫ్.పి.ఓ తమ సభ్యులకు లాభములను అందిస్తూ, ఒక సుస్థిరమైన లాభదాయక సంస్థగా ఎదగగలదు.

సహకార విలువలకు, సూత్రములకు లోబడి ఎఫ్.పి.ఓ తన నిబంధనావళి/ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను తయారు చేసుకొని, అనుసరించాలి.

## సహకార విలువలు

వికాస సంస్థ ప్రతినిధి క్రింది పోస్టరును సభ్యులకు చూపిస్తూ ప్రతీ ఎఫ్.పి.ఓ పాటించవలసిన విలువలు వివరించడం జరిగినది.

**చిత్రం 3 : సహకార విలువలు**



**స్వయం సహాయం**

సభ్యులుగా మనము కలసికట్టుగా వుంటూ కుటుంబ స్థాయిలో, గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో మరియు స్థానికముగా మార్పు చూపించాలి.

**స్వయం బాధ్యత**

మన ఎఫ్.పి.ఓ, సభ్యులు ఉపవిధులలో మరియు వ్యాపార నియమములలో పొందుపరచబడిన కనీస బాధ్యతలను పూర్తి చేయవలెనని ఆశిస్తుంది. మన ఎఫ్.పి.ఓ విజయవంతం కావాలంటే సభ్యులు ఎఫ్.పి.ఓ కార్యక్రమములను ప్రోత్సహిస్తూ, సేవలను ఉపయోగించుకొనవలెను. మనము ఇతర సభ్యులను కూడా పాల్గొనేలా వారిని ఉత్సాహపరచవలెను.

**ప్రజాస్వామ్యం**

సాధారణముగా ఏ వ్యాపార సంస్థలోనైనా ఓటింగ్ హక్కు పెట్టుబడిపై ఆధారపడి ఉంటుంది. కానీ మన ఎఫ్.పి.ఓలో సభ్యులందరూ సమానం అంటే ఒక సభ్యునికి, ఒక ఓటు మాత్రమే మరియు ఓటు హక్కును కొనుగోలు చేయలేము.

**సమానత్వం**

మన ఎఫ్.పిఓలో సభ్యులు అందరు నిర్ణయాలలో, పరిపాలనలో, సేవల వినియోగములో పాలుపంచుకోనడానికి అవకాశం వున్నది. ఎఫ్.పి.ఓ సమాన న్యాయముతో వ్యాపారము చేస్తుంది.

**ధర్మము**

మన ఎఫ్.పి.ఓ అన్ని విషయములలో ధర్మముగా వ్యవహరించడానికి కట్టుపడి ఉండవలెను. అలాగే సభ్యులు సంస్థ మూలధనముకు కావలసిన పెట్టుబడి పెట్టవలెను.

**సంఘీభావం**

కలిసివుంటే మనం శక్తివంతులం, కనుక మనము అందరం కలసి మన ఎఫ్.పి.ఓని పటిష్టముగా తయారు అయ్యేలా కృషి చేద్దాము.

పైన విలువలను వివరించిన తరువాత, మీ అవగాహన ఆధారముగా సహకార విలువలను అనుసరించటములో మీ ఎఫ్.పి.ఓను అంచనా వేయమని వికాస సంస్థ ప్రతినిధి తెలపటము జరిగినది.

| విలువ | ఆచరిస్తుంది అవును/కాదు/తెలియదు | మీరు గుర్తించిన ఆచరణలు ఏమిటి |
|---|---|---|
| స్వయం సహాయం | | |
| స్వయం బాధ్యత | | |
| ప్రజాస్వామ్యం | | |
| సమానత్వం | | |
| ధర్మము | | |
| సంఘీభావం | | |

తరువాత సహకార సూత్రముల గురించి ఈ క్రింద విధముగా వివరించటము జరిగినది.

## సహకార సూత్రములు

చాలా పటిష్టముగా రూపొందించబడి, ప్రపంచ వ్యాప్తముగా పాటించబడుచున్న కొన్ని సహకార సూత్రములకు ఎఫ్.పి.ఓలు కట్టుబడి ఉండవలెను, అనేక సహకార చట్టములు కూడా సహకార సంఘములకు తప్పనిసరిగా సహకార సూత్రముల మార్గదర్శకముతో నడవాలని సూచిస్తున్నవి. అవి ఇప్పుడు తెలుసుకుందాము.

## చిత్రం 4 : సహకార సూత్రములు


### సూత్రం 1 : స్వచ్ఛంధ సభ్యత్వం

సహకార సంఘములు, స్వచ్ఛంధ సంస్థలు అర్హత కలిగిన, సేవలు ఉపయోగించుకోవడానికి, సభ్యత్వ బాధ్యతలు వహించడానికి ఇష్టపడిన వారికి లింగ, కుల, మత, జాతి మరియు రాజకీయ వివక్ష లేకుండా సభ్యత్వం ఇవ్వాలి.




### సూత్రం 2 : ప్రజాస్వామ్య పద్దతిలో సభ్యులచే నియంత్రణ

సహకార సంఘములు సభ్యులచే నియంత్రించబడే ప్రజాస్వామ్య సంస్థలు, విధానముల రూపకల్పనలో, నిర్ణయములు చేయడములో సభ్యులు చురుకుగా పాల్గొంటారు. పాలకవర్గం సభ్యులకు జవాబుదారీ వహిస్తుంది. ప్రాధమిక సహకార సంఘములలో సభ్యులు సమాన ఓటు హక్కును కలిగి వుంటారు (ఒక సభ్యుడు, ఒక ఓటు). ఇతర స్థాయిలలోని సహకార సంస్థలు కూడా తగిన ప్రాతిపదికపై నిర్వహణ జరుగవలెను.



## సూత్రం 3 : సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం



సభ్యులు సంఘ మూలధనమును న్యాయమైన పద్ధతిలో, ప్రజాస్వామికముగా నియంత్రించుతారు. కనీసం మూలధనములోని కొంత మొత్తము సహకార సంఘ ఉమ్మడి ఆస్థిగా వుంటుంది. సభ్యులు వాటాధనముపై వడ్డీ ఏమైనా వుంటే అది పరిమితమైన రేటుతో పొందుతారు. సభ్యులు మిగులును దిగువ ఏ అవసరము కొరకైనను కేటాయించవచ్చును. సహకార సంఘ అభివృద్ధికి, రిజర్వుల ఏర్పాటుకు (ఇందులో కొంతభాగము విభజించలేనిది) సభ్యులు సంఘముతో జరిపిన వ్యవహారముల నిష్పత్తిలో చెల్లించుటకు మరియు సభ్యులచే ఆమోదించబడిన ఇతర కార్యక్రమములకు ఉపయోగించవచ్చును.


## సూత్రం 4 : స్వతంత్ర మరియు స్వయం ప్రతిపత్తి




సహకార సంఘములు స్వయం ప్రతిపత్తి కలిగి, సభ్యులచే నియంత్రించబడే స్వయం సహాయక సంఘములు. సహకార సంఘం ఇతర సంస్థలతో ఒప్పందములు కుదుర్చు కునేటప్పుడు, (ప్రభుత్వంతో సహా) లేదా బయట సంస్థల నుండి నిధులను సమకూర్చు కొనేటప్పుడు, సభ్యుల ప్రజాస్వామ్య నియంత్రణ మరియు తమ సంస్థ స్వయం ప్రతిపత్తిని కలిగి ఉండేలా చూసుకోవాలి.

## సూత్రం 5: విద్య,శిక్షణ మరియు సమాచారం

సహకార సంఘం తన సభ్యులకు, ఎన్నికైన పాలకవర్గానికి మరియు సిబ్బందికి విద్య మరియు శిక్షణ ఏర్పాటు చేయును. దీనివలన వారు తమ సంఘ అభివృద్ధికి మరింత సమర్ధవంతముగా దోహదపడగలరు.



## సూత్రం 6 : సహకార సంఘముల మధ్య సహకారం

సహకార సంఘములు స్థానిక, ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీయ సంఘాలతో కలసి పని చేయడం ద్వారా సభ్యులకు మరింత సమర్ధవంతముగా సేవలు అందించడమే కాక సహకార ఉద్యమమును బలోపేతం చెయ్యాలి.




## సూత్రం 7 : సామాజిక స్పృహ

సభ్యులచే అమోదించబడిన విధి విధానముల ద్వారా సహకార సంఘములు సుస్థిరమైన సామాజిక అభివృద్ధి కొరకు పని చేయును.



పై సూత్రములు అదనపు సమాచారములో మరింత విశదీకరించబడినవి.

మనం సహకార సూత్రముల గురించి తెలుసుకొన్నాము కాబట్టి ఇప్పుడు ఆ సూత్రాలను అమలు పరచడం చాలా ముఖ్యము. ఇప్పుడు మనము ఈ క్రింది పట్టిక సహకార సూత్రాలను అమలు పరచడానికి చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలు మరియు అవి అమలు అవుతున్నాయా, లేదా చూసుకోవడానికి అవసరమయ్యే తనిఖీ జాబితాను చూద్దామని వికాస సంస్థ ప్రతినిధి తెలపటము జరిగినది.

**పట్టిక : రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో సహకార సూత్రాల ఆచరణ**

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| **1** | **స్వచ్ఛంధ సభ్యత్వము** | | |
| | సభ్యత్వపు కట్టుబాట్లు | – సభ్యత్వం కొరకు అర్హతలు<br>– సభ్యత్వం తీసుకొనుటకు విధానాలు<br>– సభ్యత్వం ఉపసంహరణకు విధానాలు | i. ఉపవిధులు & వ్యాపార నియమాలు<br>ii. ధరఖాస్తులు, సభ్యత్వ రిజిస్టరు, వసూలు రశీదు & ఆవర్జా పత్రము, వాటాధనం సర్టిఫికేట్<br>iii. ఉపసంహరణ రిజిస్టర్ & దరఖాస్తు |
| | సేవల వినియోగం | – రైతు ఉత్పత్తిదారుల సంస్థ అందిస్తున్న సేవలు<br>– సేవల వినియోగం | i. వ్యాపార రిజిస్టర్ – అందించిన సేవలకు సంబంధించి<br>ii. సభ్యుల వ్యక్తిగత పాస్ బుక్ మరియు ఆవర్జాలు (సేవల వారీగా) |
| | సభ్యత్వపు బాధ్యతలకు కట్టుబడుట | – కనీస వ్యాపార లావాదేవీల వినియోగం పై నిర్ధిష్టత (సభ్యుల కొనసాగింపునకు ప్రమాణాలు)<br>– మహాసభ సమావేశాలలో హాజరు<br>– ఎన్నికలలో పాల్గొనుటకు ప్రమాణాలు<br>– సభ్యుల యొక్క బకాయి వివరాలు: వాటాధనం, సభ్యత్వ రుసుము, సేవ రుసుము, సభ్యుల ఆర్థిక సహకారం, పొదుపులు, అప్పులు | i. ఉపవిధులు & వ్యాపార సూత్రాలు<br>ii. మహాసభ సమావేశాల తీర్మానం పుస్తకము<br>iii. సభ్యుల ఓటర్ల లిస్టు<br>iv. సభ్యుల వ్యక్తిగత ఆవర్జా / నగదు పుస్తకము |

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| **2** | **ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యులచే నియంత్రణ** | | |
| | ప్రజాస్వామ్య సంస్థ | – పాలకవర్గం కూర్పు – సభ్యుల నుండి ఎన్నిక<br>– పాలకవర్గం కాల పరిమితి<br>– ఎన్నికల ప్రక్రియ<br>– ప్రాతినిధ్యం – భౌగోళ, వర్గం, లింగము మొ. | i. ఒకవేళ సమాఖ్య అయితే – ప్రాతినిధ్యం ఆధారిత పరిమాణం, భౌగోళ స్థాయి, లింగము, మొ. ఉపవిధులు, వ్యాపార నియమాలు<br>ii. విధి విధానాలు<br>iii. మహాసభ సమావేశాల తీర్మానం పుస్తకము |
| | ఎన్నికైన ప్రతినిధులు సభ్యులకు జవాబుదారీ | – లావాదేవీలలో పారదర్శకత<br>– సభ్యుల అభిప్రాయాలు & వివాదాల పరిష్కార విధానాలు<br>– క్రమం తప్పకుండా ఎన్నికలు<br>– పాలకవర్గ సభ్యుల అర్హత మరియు కొనసాగింపు ప్రమాణం<br>– పాలకవర్గ సభ్యుల అనర్హత, తొలగింపు<br>– అంతర్గత నియంత్రణ<br>– మహాసభ సమావేశం మరియు అత్యవసర మహాసభ సమావేశాల తీరు<br>– సాధారణ అంతర్గత మరియు శాసనాత్మక ఆడిట్లు<br>– మహాసభకు వార్షిక నివేదిక సమర్పణ (ప్రతి సభ్యులకు ఒక ప్రతి) | i. మహాసభకు పాలకవర్గ పనితీరుపై నివేదిక, ఆచరణలో ఉన్న ప్రామాణిక నిర్వహణ లెక్కల పద్ధతులు<br>ii. మహాసభ మరియు అత్యవసర మాహాసభ తీర్మానాల పుస్తకము<br>iii. ఆడిట్ నివేదికలు<br>iv. ఆడిట్ నివేదిక ప్రకారం తీసుకున్న చర్యలు<br>v. వార్షిక నివేదిక<br>vi. పాలకవర్గ పనితీరుపై నివేదిక |

apmas

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| **3** | **సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం** | | |
| | రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క స్వంత నిధి | రైతు ఉత్పత్తిదారుల సంస్థకు సభ్యుల ఆర్థిక సహకారం<br>– వాటాధనము<br>– పొదుపులు<br>– సభ్యుల విరాళం<br>– సభ్యుల డిపాజిట్లు | i. సాధారణ ఆవర్జా, ఆర్థిక పట్టికలు |
| | మూలధనంపై ప్రజాస్వామ్య నియంత్రణ | మహాసభలో నిర్ణయించి ఆమోదం తెపిన ప్రకారం<br>– వాటాధనం పైన నియమిత వడ్డీ<br>– సభ్యులకు బోనసు<br>– నిధుల (రిజర్వు) ఏర్పాటు & కేటాయింపు<br>– లోటు నిర్వహణ విధానం | i. సాధారణ ఆవర్జా<br>ii. సభ్యుల వ్యక్తిగత ఆవర్జా<br>iii. మహాసభ తీర్మానాలు |
| **4** | **స్వతంత్ర మరియు స్వయం ప్రతిపత్తి** | | |
| | నిర్ణయం తీసుకునే విధాన ప్రక్రియ | – పాలకవర్గం ద్వారా అంతిమ నిర్ణయం తీసుకోవడం<br>– పాలకవర్గ సభ్యులు వివిధ ఒప్పందాల పైన పూర్తిస్థాయి చర్చలు (షరతులు & నిబంధనలపై) జరిపిన తరువాతనే నిర్ణయం చేసి సంతకం చెయ్యాలి | i. పాలకవర్గ సమావేశపు తీర్మానాల పుస్తకం<br>ii. ఇతర సంస్థలతో ఒప్పందాలపై అనుసరించాల్సిన విధానాలు |

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| | | – ఒప్పందాలలో ఇతర సంస్థల నియంత్రణను కలిగి ఉండకుండా చూడాలి – మరీ ముఖ్యంగా ఇతర సంస్థలు ఎఫ్.పి.ఓ సిబ్బందిని నియమించడం, నేరుగా వారి సిబ్బందికి జీతాలు చెల్లించడం,<br>– ఒప్పందాలలో అన్నీ పార్టీల విధులు మరియు పాత్రలు స్పష్టంగా ఉండాలి | |
| | స్వావలంబన | – నిర్వహణ మరియు పరిపాలన ఖర్చులను సొంత ఆదాయం నుండి భరించే విధంగా ఉండాలి<br>– స్థానిక మానవ వనరులను తయారు చేసుకోవడం – ఉత్తమ రైతులు, యువత, (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సిఆర్పీలు)) మొదలైనవారు<br>– ఉన్నత స్థాయి సంస్థలలో సభ్యత్వం & ప్రాతినిధ్యం, స్వపరిపాలనపై వారి నియంత్రణ ఉండకూడదు. | i. పాలకవర్గ సమావేశపు తీర్మానాల పుస్తకం<br>ii. ఇతర సంస్థలతో ఒప్పందాలపై అనుసరించాల్సిన విధానాలు<br>iii. నిర్వహణ పరిపుష్టి<br>iv. ఆర్థిక పరిపుష్టి<br>v. నిధుల సమీకరణలపైన మరియు పరిపాలన పైన విధి విధానాలు<br>vi. శిక్షణ నివేదికలు<br>vii. సిఆర్పి రిజిస్టర్ |

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| **5** | **విద్య, శిక్షణ మరియు సమాచారం** | | |
| | సభ్యులకు అవగాహన కల్పించటం | – సభ్యులకు అవగాహన కల్పించుట<br>– ఉత్తమ సభ్యులకు అవార్డులు<br>– సభ్యులకు కావలసిన సమాచారం అందుబాటు<br>– శిక్షణలు మరియు క్షేత్ర సందర్శనాలు ఏర్పాటు చేయుట<br>– సాంకేతిక నవ పద్ధతులను ఉపయోగించుట<br>– సాంకేతిక ప్రదర్శనలు<br>– పొలం బడులు | i. కరపత్రాలు, పోస్టర్లు, వీడియోలు, మొ.<br>ii. శిక్షణల కొరకు నిధుల ఏర్పాటు<br>iii. శిక్షణ నివేదికలు<br>iv. నోటీస్ బోర్డు ప్రదర్శన<br>v. సాంకేతిక సంస్థలతో ఒప్పందాలు |
| **6** | **సహకార సంఘాల మధ్య సహకారము** | | |
| | సమాఖ్యలతో సంబంధం | – సమాఖ్య నుండి సేవలు పొందడం మరియు వినియోగించడం<br>– సమాఖ్యలో సమాచారాన్ని పంచుకోవడం<br>– సమాఖ్య సమావేశాలలో పాల్గొనడం<br>– సమాఖ్యలో సభ్యత్వపు బాధ్యత పరిపూర్ణంగా నిర్వర్తించడం | i. సమాఖ్యలో సభ్యత్వం పొందడం, సమావేశాలలో పాల్గొనడం<br>ii. మహాసభ తీర్మానాల పుస్తకం |
| | ఇతర రైతు ఉత్పత్తి దారుల సంస్థలతో సంబందం– అనుభవాలు పంచుట & నేర్చుకొనుట | – ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సందర్శించడం, వారి అనుభవాలు పంచుట & నేర్చుకొనుట | i. పాలకవర్గ సభ్యులకు/ సిబ్బందికి క్షేత్ర సందర్శనాలు<br>ii. ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో ఒప్పందం |

| క్రమ సంఖ్య | సహకార సూత్రము | ఆచరణలు | ఆచరణపై తనిఖీ జాబితా |
|---|---|---|---|
| | | – ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో ఉమ్మడి వ్యాపార కార్యకలాపాలు మరియు వాణిజ్యాన్ని చేపట్టడం<br>– ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో సంయుక్తంగా ఇతర సంస్థల నుండి సేవలు పొందడం<br>– ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో కలిసి వారి ప్రయోజనాల కోసం పని చేయుట | |
| **7** | **సామాజిక స్పృహ** | | |
| | స్థానికంగా ఉన్న కమ్యూనిటీ సభ్యులకు సేవలు అందించుట | – కమ్యూనిటీ సభ్యుల కోసం సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు కేటాయించుట<br>– స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా విధానాలు<br>– ప్రభుత్వ అభివృద్ధి పథకాలను స్థానిక కమ్యూనిటీ సభ్యులకు తెలియజేయటం<br>– సహజ వనరుల మరియు పర్యావరణం సుస్థిర అభివృద్ధి కొరకు పని చేయడం | i. ఉపవిధులు & వ్యాపార నియమాలు<br>ii. పాలకవర్గ మరియు మహాసభ సమావేశాల తీర్మానాల పుస్తకం<br>iii. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో ఒప్పంద పత్రాలు |

# పరస్పర సహాయ సూత్రములు

కంపెనీల చట్టం 2013 విభాగం 581 జి ఉప-విభాగం (2)లో చెప్పబడిన ప్రకారం ఉత్పత్తిదారుల కంపెనీలు పరస్పర సహాయక సూత్రముల ఆధారముగా పని చెయ్యాలి. చట్టం ఈ సూత్రములు కంపెనీల ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్‌లో పొందుపరచబడవలెనని స్పష్టం చేసినది. ఈ పరస్పర సహాయ సూత్రములు పైన చర్చించిన సహకార సూత్రములను చాలా వరకు పోలి ఉంటాయి.

పరస్పర సహాయ సూత్రములు దిగువ వివరించటము జరిగినది.

**పట్టిక 2: పరస్పర సహాయ సూత్రములు**

| | |
|---|---|
| **సూత్రం 1** | **స్వచ్ఛంధ సభ్యత్వం** |
| ఉత్పత్తిదారుల కంపెనీ సేవలు లేదా సౌకర్యములను వినియోగించుకొనే లేదా పాల్గొనే వీలు కలిగి సభ్యత్వ బాధ్యతలను వహించడానికి అంగీకరించిన అర్హులైన వారందరికీ స్వచ్ఛందముగా సభ్యత్వం అందుబాటులో ఉండవలెను. | |
| **సూత్రం 2** | **ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యులచే నియంత్రణ** |
| ఉత్పత్తిదారుల కంపెనీలు సభ్యులచే నియంత్రించబడే ప్రజాస్వామ్య సంస్థలు. సభ్యులు ఓటింగ్‌లో మరియు నిర్ణయములు చేయుటలో చురుకుగా పాల్గొంటారు. ప్రాధమిక సంస్థలో వాటా ధనముకు సంబంధం లేకుండా ప్రతి సభ్యునికి ఒకే ఓటు (ఒక సభ్యుడు, ఒక ఓటు) కలిగి వుంటారు. | |
| **సూత్రం 3** | **ఎన్నికైన బోర్డుచే పరిపాలన** |
| ఉత్పత్తిదారుల కంపెనీ, ఎన్నికైన సభ్యులు డైరెక్టర్లుగా గల బోర్డుచే పరిపాలింపబడును. ఈ బోర్డ్, సభ్యులకు జవాబుదారీ వహించును. | |
| **సూత్రం 4** | **పరిమితమైన లాభము** |
| సభ్యులకు వాటా ధనముపై పరిమితమైన వడ్డీ (ఆర్టికల్స్‌లో పేర్కొనబడిన గరిష్ట లాభాంశం) లభించును. | |

**సూత్రం 5** సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం

ఉత్పత్తిదారుల కంపెనీ కార్యక్రమాలు వలన లభించిన లాభమును దిగువ పేర్కొన్న ప్రకారం న్యాయమైన తరహాలో పంచబడును. 1) ఉత్పత్తిదారుల కంపెనీ వ్యాపార అభివృద్ధికి 2) ఉమ్మడి సదుపాయముల కల్పనకు 3) వ్యాపార కార్యక్రమములలో పాల్గొన్న నిష్పత్తిలో సభ్యులకు పంచడానికి వినియోగించబడును.

**సూత్రం 6** విద్య, శిక్షణ మరియు సమాచారం

ఉత్పత్తిదారుల కంపెనీ తన సభ్యులకు, సిబ్బందికి మరియు ఇతరులకు పరస్పర సహాయక సూత్రములు మరియు పరస్పర సహాయ పద్ధతులపై విద్య అందించడానికి నిబంధన రూపొందించ బడవలెను.

**సూత్రం 7** ఉత్పత్తిదారుల కంపెనీల మధ్య సహకారం

ఉత్పత్తిదారుల కంపెనీలు స్థానికముగా, జాతీయ, అంతర్జాతీయముగా చురుకుగా ఇతర ఉత్పత్తిదారుల కంపెనీలతో మరియు అటువంటి సూత్రములు పాటించే ఇతర సంస్థలతో సహకరించుకుంటూ సభ్యుల మరియు సమాజము అవసరములను తీర్చవలెను.

## అభ్యాసం

దిగువ కొన్ని సూత్రములకు తగిన సందర్భములు ఇవ్వబడినవి. ఈ సందర్భములు ఆయా సూత్రముకు అనుగుణముగా లేదా వ్యతిరేకంగా వున్నది సమాధానం చెప్పగలరు, మరియు దానికి వివరణ కూడా ఇవ్వగలరు.

**సూత్రం 1** **స్వచ్ఛంధ సభ్యత్వం**

ఒక డైరీ సహకార సంఘములో సభ్యులు అందరూ మహిళలే

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

ఒక ఎఫ్.పి.ఓ బోర్డు సభ్యులు వివిధ సమాచార సామాగ్రి ద్వారా సభ్యత్వ ప్రచారమును చేపట్టారు. ఇందులో భాగముగా తన వ్యవహార పరిధిలోని అర్హులైన, సంభవమైన రైతులను సభ్యులుగా చేర్చుకుంటున్నారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

మరొక ఎఫ్.పి.ఓ.లో రైతులు ఉపయోగించుకోనవలసిన సేవల గురించి, సభ్యత్వ బాధ్యతలు గురించి వారికి సరైన అవగాహన కలిగించకుండా వారిని సభ్యులుగా చేర్చుకొనడం జరిగినది. ఫలితముగా అనేక మంది సభ్యులు ఎఫ్.పి.ఓ.లో అనాసక్తి కలిగిన వారుగా తయారైనారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

**సూత్రం 2 ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యులచే నియంత్రణ**

ఒక సహకార సంఘములో సగం మంది సభ్యులు మిగిలిన సభ్యులకన్నా రెండు రెట్లు వాటా ధనం చెల్లించారు, కనుక వారికి ఇతర సభ్యుల కన్నా రెట్టింపు ఓటింగ్ హక్కు కావాలని డిమాండ్ చేస్తున్నారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

పైన పేర్కొన్న సహకార సంఘములో మొదటి సగం సభ్యులు ఇతర సభ్యుల కన్నా రెండు రెట్లు సేవలు ఉపయోగించుకుంటున్నారు, ఈ విషయములో కూడా వారు తమకు రెండు రెట్లు ఓటింగ్ హక్కు డిమాండ్ చేస్తున్నారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

**సూత్రం 3 ఎన్నికైన బోర్డుచే పరిపాలన**

ఒక ఎఫ్.పి.ఓ.లో మహాసభ సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశంలో కోరం కన్నా ఎక్కువ సంఖ్యలో అర్హతగల సభ్యులు హాజరై, చురుకుగా చర్చలలో, ఓటింగ్‌లో పాల్గొని బోర్డును ఎన్నుకున్నారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

పైన పేర్కొన్న ఎఫ్.పి.ఓ.లో బోర్డు మహాసభ నిర్ణయముల ప్రకారం నిర్వహణ చేస్తూ, క్రమము తప్పకుండా వార్షిక నివేదికలను, అవసరమైన సమాచారముతో అందచేసింది.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

మరొక ఎఫ్.పి.ఓ.లో ప్రోత్సాహక సంస్థ బోర్డు సభ్యులను ఎంపిక చేస్తారు, అందువలన అనర్హులైన మరియు శక్తివంతమైన వారు బోర్డులోకి రావటము జరిగినది.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:**..........................................................................................

**సూత్రం 4 పరిమితమైన లాభము**

ఒక ఎఫ్.పి.ఓ లో బోర్డు వచ్చిన మొత్తం లాభమును ఏ రిజర్వులకు కేటాయించకుండా సభ్యులకు లాభాంశముగా పంచాలని తీర్మానం చేసినది. (నిబంధనావళిలో పేర్కొన్న మొత్తము కన్నా ఎక్కువ మొత్తము).

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

**సూత్రం 5 సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం**

మరొక ఎఫ్.పి.ఓలో బోర్డు లాభమును ఎఫ్.పి.ఓ అభివృద్ధికి, రిజర్వులకు కేటాయించిన తరువాత సభ్యులకు లాభాంశమును పంపిణి చేయడానికి, తగినంత మిగులు ఉండేలా చర్య తీసుకొన్నది.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

ఒక ఎఫ్.పి.ఓ తమకు వచ్చిన లాభమును సేవలు వినియోగించుకున్న నిష్పత్తిలో కాకుండా అందరి సభ్యులకు సమానముగా పంపిణి చేయడానికి బోర్డు నిర్ణయం చేసినది.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

మరొక ఎఫ్.పి.ఓ.లో లాభములో కొంత భాగం సభ్యులు ఎఫ్.పి.ఒతో చేసిన వ్యాపార నిష్పత్తిలో పంచుకున్నారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:**

..........................................................................................

**సూత్రం 6 విద్య, శిక్షణ మరియు సమాచారం**

ఒక ఎఫ్.పి.ఓ.లో బోర్డు సభ్యులకు, సభ్యులకు మరియు సిబ్బందికి పరస్పర సహాయక సూత్రముల మీద లేదా పరస్పర సహాయ సూత్రాల మీద ఎటువంటి విద్యను అందించలేదు. దీనివలన బోర్డుకు జవాబుదారీ లోపించినది, సభ్యులు వ్యాపారములో ఎటువంటి పాలు పంచుకోవటము లేదు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:**..........................................................................................

**సూత్రం 7 ఉత్పత్తిదారుల సంస్థల మధ్య సహకారం**

ఒక ఎఫ్.పి.ఓ. తన సభ్యులు పండించిన పంటని కొనుగోలు చేసే సేవను అందజేయు చున్నది. సమీప ప్రాంతములో వున్న మరొక ఎఫ్.పి.ఓ గోదాము సదుపాయం మరియు పెట్టుబడి లేక, పంట కొనుగోలు చేపట్టలేక పోయింది. మొదటి ఎఫ్.పి.ఓ.

తన సభ్యులందరి ఉత్పత్తి సేకరించిన తరువాత, రెండవ ఎఫ్.పి.ఓ. సభ్యుల ఉత్పత్తిని సేకరించడానికి సహాయం అందించినది, తద్వారా ఆ సభ్యులు కూడా ప్రయోజనం పొందినారు.

**సమాధానం:** అనుగుణం వ్యతిరేకం

**వివరణ:** ..........................................................................................

మీ ఎఫ్.పి.ఓ పైన పేర్కొన్న సూత్రములను ఎంతవరకు పాటిస్తున్నది అని వికాస సంస్థ ప్రతినిధి చివరగా సభ్యులను అడగటము జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమములలో వ్యవసాయంలోని అడ్డంకులను అధిగమించడానికి సమిష్టి కృషి ఆవశ్యకత, సమిష్టి కృషికి అవసరమైన చట్టపరమైన సంస్థ, దాని అర్థం, ముఖ్య లక్షణములు, విలువలు మరియు సూత్రముల గురించి తెలుసుకున్నాము. దీనితో మీరు మీ ఎఫ్.పి.ఓను సమర్ధవంతమైన, శక్తివంతమైన సంస్థలుగా నడపగలరని ఆశిస్తున్నామని వికాస సంస్థ ప్రతినిధి శిక్షణను వివరించటము జరిగినది.

తరువాత వికాస సంస్థ కార్యకర్త సభ్యులను ఉద్దేశించి ఎఫ్.పి.ఓ అంటే ఏమిటి, ఎఫ్.పి.ఓ విలువలు మరియు సూత్రములు గురించి చర్చించాము. ఇప్పుడు మనము ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ గురించి చర్చిద్దాము అని తెలపడం జరిగింది.

3

# ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ - ఆవశ్యకత మరియు ప్రాధాన్యత

## ఉద్దేశ్యం



**పాలకవర్గ సభ్యులు ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్, ఆవశ్యకత మరియు ప్రాధాన్యతల గురించి అవగాహన పొందుతారు.**

**రిజిస్ట్రేషన్ కొరకు అనువైన వివిధ చట్టాలు ఏమిటో తెలుసుకుంటారు**

## విషయాంశములు

1. రిజిస్ట్రేషన్ – ఆవశ్యకత మరియు ప్రాధాన్యత
2. ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ కొరకు అనువైన వివిధ చట్టాలు

**వి**కాస సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ ఇంతకు మునుపు మనము "సభ్యులకు సేవలందించడానికి ఎఫ్.పి.ఓలు వివిధ వ్యాపార కార్యక్రమములను చేపట్టాలని తెలుసుకున్నాము. ఈ కార్యక్రమాల నిర్వహణ కొరకు ఎఫ్.పి.ఓ అనేక సంస్థలతో ఒప్పందములు చేసికొనవలెను, నిధులను సేకరించాలి మరియు వనరులను సమకూర్చుకోవాలి. కనుక ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ అవసరము అని తెలియజేయటం జరిగింది.

తరువాత ప్రతినిధి సభ్యులను క్రింద ప్రశ్నలు వేయటము జరిగినది. "రిజిస్ట్రేషన్ అంటే ఏమిటి?" మన ఎఫ్.పి.ఓ అటవీ ఉత్పత్తిలతో వ్యాపారం చేయాలంటే అటవీశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మన ఎఫ్.పి.ఓలు కూడా సహకార సంఘముగా లేదా ప్రొడ్యూసర్ కంపెనీగా రిజిస్ట్రేషన్ చేసుకొన్నది. అయితే అటవీశాఖ వద్ద, చట్టములో రిజిస్ట్రేషన్ల మధ్య వ్యత్యాసం ఏమిటి?

సభ్యుల నుండి వచ్చిన సమాధానములను కలుపుకుంటూ, వికాస సంస్థ ప్రతినిధి రెండు రిజిస్ట్రేషన్ల మధ్య తేడాను వివరించారు. అటవీశాఖతో రిజిస్ట్రేషన్ అంటే అటవీశాఖ వ్యవహార పరిధిలో ఎఫ్.పి.ఓ పని చేయడం, సహకార సంఘముగా లేదా ప్రొడ్యూసరు కంపెనీగా నమోదు చేయడం



apmas

అంటే ఎఫ్.పి.ఓ ఒక వ్యక్తికి వున్న హక్కులను, సంస్థగా పొందటము అంటే ఉదాహరణకు మన కుటుంబమునకు ఒక ఎకరం భూమి ఉంటే మన కుటుంబములో ఒకరి పేరున రిజిస్ట్రేషన్ ఎందుకు చేయించుకుంటాము? అని సభ్యులను అడగటము జరిగినది.

| |
|---|
| మీ సమాధానము క్రింద వ్రాయండి |
| ................................................................................................................ |
| ................................................................................................................ |
| ................................................................................................................ |

తరువాత వికాస ప్రతినిధి వివరించటము జరిగినది. భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొనడం ద్వారా ఆ వ్యక్తి తన పేరుపై భూమిని లీజు, తనఖా/తాకట్టు లేదా విక్రయించే చట్టపరమైన హక్కులు లభించును. బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల నుండి ఋణ సదుపాయం లభించును. ఎవరైనా మన భూమిని ఆక్రమించిన అతనిపై దావా వేయవచ్చును, అదేవిధముగా మనము వేరే వారి భూమిని ఆక్రమించితే వారు మనపై దావా వేయవచ్చును. ఇంకొక ముఖ్యమైన విషయం ఆ భూమిని తన కూతురు/ కొడుకు/ మనమడు/ మనమరాలు పేరిట కూడా బదిలీ చేయవచ్చును.

అదేవిధముగా మన ఎఫ్.పి.ఓ ను రిజిస్ట్రేషన్ చేస్తే ఎఫ్.పి.ఓ వ్యక్తి వలె చట్టపరమైన హక్కులు పొందును. ఎఫ్.పి.ఓ తన పేరుతో

- బయట సంస్థలతో ఒప్పందములు చేసుకొనవచ్చును.
- ఆస్తులను కలిగి ఉండటానికి, ఆస్తులను కొనడము,అమ్మడము, తనఖా/తాకట్టు పెట్టుట మొదలగు వ్యవహారములను సంస్థ పేర చేయవచ్చును.
- ఏ సంస్థ/ వ్యక్తితో అయినా దావాలు పడవచ్చు,
- సభ్యులు చేరవచ్చును, విరమించుకొనవచ్చును,ఎఫ్.పి.ఓ భవిష్యత్ తరముల వారికి కూడా సేవలు అందించవచ్చును.

కనుక మనము మన ఎఫ్.పి.ఓలను రిజిస్ట్రేషన్ చేసుకొనవలసి వుంటుంది. తరువాత ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ కొరకు అనువైన చట్టాల గురించి వికాస సంస్థ ప్రతినిధి వివరించటము జరిగినది.

## ఎఫ్.పి.ఓకు అనువైన చట్టాలు

- ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్‌కు ఈ క్రిందివి అనువైన చట్టాలు

1. కంపెనీల చట్టం 2013లో ఉత్పత్తిదారుల కంపెనీ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం.
2. బహుళ రాష్ట్ర సహకార సంఘముల చట్టం 2002లో సహకార సంఘంగా (మల్టీ స్టేట్ కో-పరేటీవ్ సొసైటీస్ యాక్ట్ 2002), వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం.
3. వివిధ రాష్ట్ర సహకార చట్టములు ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార చట్టం 1995.

   ఉత్పత్తిదారుల కంపెనీలు వారు రూపొందించి, కంపెనీ రిజిస్ట్రార్ ఆమోదించిన ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్ ఆధారముగా పనిచేయును. సహకార సంఘములు సంఘం రూపొందించి, సహకార రిజిస్ట్రార్ ఆమోదించిన ఉపవిధులకి అనుగుణముగా పని చేయును.

పై చట్టాలను అనుసరించి మన ఎఫ్.పి.ఓ తయారు చేసుకొనే ఆర్టికల్స్ / ఉపవిధులు/నిబంధనావళి/ బైలాలను తయారు చేసుకోవాలి. ఇందులో ఎఫ్.పి.ఓ లక్ష్యములు, వాటి కార్యక్రమములకు సంబందించిన వివిధ అంశములు గురించి వివరించును మరియు ఎఫ్.పి.ఓ పని చేయుటకు మార్గదర్శినిగా వుంటుంది అని వికాస సంస్థ ప్రతినిధి వివరించి శిక్షణను ముగించటము జరిగినది.

# కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

सत्यमेव जयते

GOVERNMENT OF INDIA
MINISTRY OF CORPORATE AFFAIRS

Central Registration Centre

## Certificate of Incorporation

[Pursuant to sub-section (2) of section 7 of the Companies Act, 2013 (18 of 2013) and rule 18 of the Companies (Incorporation) Rules, 2014]

I hereby certify that SRI NALLAREDDY SWAMY FARMERS PRODUCER COMPANY LIMITED is incorporated on this Twenty fourth day of May Two thousand nineteen under the Companies Act, 2013 (18 of 2013) and that the company is limited by shares.

The Corporate Identity Number of the company is U01100AP2019PTC111980.

The Permanent Account Number (PAN) of the company is ABCCS1151N *|@

The Tax Deduction and Collection Account Number (TAN) of the company is VPNS16430B *|@

Given under my hand at Manesar this Twenty fourth day of May Two thousand nineteen .

Digital Signature Certificate
ALOK TANDON
Deputy Registrar Of Companies
For and on behalf of the Jurisdictional Registrar of Companies
Registrar of Companies
Central Registration Centre

Disclaimer: This certificate only evidences incorporation of the company on the basis of documents and declarations of the applicant(s). This certificate is neither a license nor permission to conduct business or solicit deposits or funds from public. Permission of sector regulator is necessary wherever required. Registration status and other details of the company can be verified on www.mca.gov.in

---

Mailing Address as per record available in Registrar of Companies office:

SRI NALLAREDDY SWAMY FARMERS PRODUCER COMPANY LIMITED
3-105, Handri Khairawadi, Gonegandla, KURNOOL, Kurnool, Andhra Pradesh, India, 518463

* as issued by the Income Tax Department

apmas

# సహకార సంఘాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

File No.DCOATP-NC0MACS(REG)/24/2019-JA(2)-DCO-ATP

***GOVERNMENT OF ANDHRA PRADESH***
***DEPARTMENT OF COOPERATION***
***CERTIFICATE***

*(Certificate of Registration under section 5 of the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995)*

***Under the powers vested in terms of Go.Ms.No.118 Agriculture & Cooperation (Coop.IV) Department, Dated: 02-04-1996,*** 31 the Registrar of Mutually Aided Cooperative Societies/District Cooperative Officer, Ananthapuramu do hereby register **Peddavaduguru Mahila Raithu Utpathidarula Paraspara Sahayaka Sahakara Sangham Ltd., Ravuludiki Village, Peddavaduguru Mandal, Ananthapuramu** District with Registration Number **AMC/ATP/DCO/2019/4878** together with its bye-laws.

Given under my hand and seal on this 21st day of **May-2019.**

**P.Narayanaswamy,**
**Registrar of Mutually Aided Cooperative Societies/**
**District Cooperative Officer,**
**Ananthapuramu.**

Signature valid

Digitally signed by NA[illegible]AYANA SWAMY PATHIPAT[illegible]
Date: 2[illegible] 05.2[illegible] [illegible]:26:21 IST
Reason: [illegible]



apmas

4

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ) ముఖ్య లక్షణములు

## ఉద్దేశ్యం




**పాలకవర్గ సభ్యులు ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణముల గురించి తెలుసుకుంటారు**

### విషయాంశములు

1. ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణములు


వికాస సంస్థ నిర్వహించిన తదుపరి శిక్షణా కార్యక్రమములో ఇతర రైతులతో పాటు శ్యాం, రామయ్య మరియు సుదర్శన్‌లు హాజరయ్యారు. పరిచయాలు అయిన తరువాత శిక్షణను ప్రారంభిస్తూ "ఇప్పుడు మనం ఎఫ్.పి.ఓ లక్షణముల గురించి చర్చించుకుందామని" వికాస సంస్థ ప్రతినిధి తెలపటం జరిగింది.

ఏదైన ఒక దానిని మనము గుర్తించాలి అంటే దానికి కొన్ని గుర్తులను గమనిస్తాము. ఉదాహరణకు సోయాబీన్ విత్తనాలను చూసినప్పుడు వాటి రంగు, ఆకారము చూసి గుర్తు పడతాము. అదేవిధముగా విత్తనములు కొంచెం పొడవు వుంటే వాటిని సోయాబీన్ అనలేము. అది వరి కావచ్చు. అదేవిధముగా ఎఫ్.పి.ఓ ను కూడా కొన్ని లక్షణములతో గుర్తు పట్టవచ్చు.






**వరి**



**ఎఫ్.పి.ఒ లక్షణములు**




ఉదాహరణకు ఒక ఎఫ్.పి.ఓ సభ్యుల ఉత్పత్తి అవసరములు అనగా విత్తనములు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలను సరఫరా చేసే సేవలను సభ్యులకు అందిస్తున్నది. ఈ ఎఫ్.పి.ఓకు ఎరువులు మరియు విత్తనములు సరఫరా చేసే ప్రైవేటు డీలరుకు వున్న తేడాను ఏ విధముగా గమనించవచ్చు.

| ఎఫ్.పి.ఓ | ప్రైవేట్ డీలరు |
|---|---|
| | |
| | |
| | |
| | |

పై చర్చల నుండి మనము ఎఫ్.పి.ఓ లక్షణములను తెలుసుకుందామని చిత్రం 5 పోస్టరును చూపిస్తూ వివరించటము జరిగినది.


## చిత్రం 5 : ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణములు

### వ్యాపార సంస్థ



- ఉత్పత్తికి ముందు, ఉత్పత్తి సమయములో మరియు ఉత్పత్తి తరువాత అవసరములకు సంబంధించిన కార్యక్రమములలో నిమగ్నమై వుండును.

### స్వతంత్ర మరియు స్వయం ప్రతిపత్తి





- రైతుల స్వంతముగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు వ్యాపార సంస్థ

### చట్టబద్ధమైన సంస్థ




- సిబ్బంది మరియు పద్ధతులు కలిగిన రిజిస్టరైన సంస్థ

## సభ్యులపై ఆదారపడి నడిచే సంస్థ



- సభ్యులే యజమానులు మరియు నియంత్రణదారులు.
- సభ్యులకు అవసరమైన సేవలు అందించబడును.

## సభ్యుల నుండి మూలధనం సేకరణ



- సభ్యులు మూలధనమును సమకూర్చుతారు.

## స్వయం పరిపాలనతో నడిచే సంస్థ



- సభ్యుల నుండి, సభ్యులచే ఎన్నుకొనబడిన పాలకవర్గము సభ్యులకు జవాబుదారీగా పరిపాలన చేస్తారు

## ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రణ



- ఒక సభ్యునికి ఒక ఓటు

పైన తెలిపిన ప్రకారం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక రిజిస్టరైన, చట్టబద్ధమైన సంస్థ. ఎఫ్.పి.ఓ పరిపాలనకు పాలకవర్గమును, కార్యక్రమ నిర్వహణకు సిబ్బంది మరియు పద్ధతులను కలిగి వుంటుంది. ఎఫ్.పి.ఓ సంబంధిత చట్టములోని నిబంధనలు అన్నీ పాటించే సంస్థ. ఇది సభ్యులే యాజమాన్యం వహించే, ప్రైవేటు వ్యాపార సంస్థ. ఈ సంస్థ పంట ఉత్పత్తి అవసరముల సరఫరా, విత్తన ఉత్పత్తి, సభ్యులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ యంత్రంతో ఉత్పాదకత పెంచే సేవలు, సేకరణ, సంసాధన (ప్రాసెసింగ్) మరియు విలువ పెంచే విధానము, మార్కెటింగ్ మొదలగు వివిధ కార్యక్రమములను చేపట్టును.

శ్యాం, రామయ్య మరియు సుదర్శన్‌లకు ఇంతకు ముందు రైతు బృందముల గురించి తెలిసి ఉన్నప్పటికీ, ఈ పద్ధతి, విధానం వారికి వేరుగా అనిపించినది. వీరు ఇప్పుడు ఎంతో ఉత్సాహముతో త్వరలో తమ ఎఫ్.పి.ఓ ను నమోదు చేసి తోటి రైతులను సభ్యులుగా చేర్చుకోవడానికి ప్రయత్నం ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఎఫ్.పి.ఓ. రూపములో ఒక ఆశా కిరణము తమ జీవితములో వచ్చిందనుకుంటూ ఆనందముతో తమ గ్రామానికి తిరిగి బయలు దేరారు.

## అదనపు సమాచారము

## సహకార సూత్రముల వివరణ

### సూత్రం 1: స్వచ్ఛంధ సభ్యత్వము

ఎఫ్.పి.ఓ. వ్యవహార పరిధిలో సేవలు ఉపయోగించుకొనగల మరియు సభ్యత్వ బాధ్యతలను నిర్వహించడానికి అంగీకరించే వారిని సభ్యులుగా చేర్చుకొనుట జరుగును. సభ్యులు సేవలను ఉపయోగించుకోగలగడం ఒకటే సరిపోదు, సభ్యులుగా కొనసాగాలన్నా సేవలను ఉపయోగించుకొనవలెను. ఎఫ్.పి.ఓ. ఏర్పాటు ఏదైనా ప్రోత్సాహక సంస్థ సహాయముతో జరిగినప్పటికీ, సభ్యులు సభ్యత్వమును బలవంతముగా కాకుండా స్వచ్ఛందముగా తీసుకొంటారు,

### సూత్రం 2 : ప్రజాస్వామ్య పద్దతిలో సభ్యులచే నియంత్రణ

ఎఫ్.పి.ఓ.లలో సభ్యులందరూ సమాన ఓటు హక్కు కలిగి వుంటారు, సమాఖ్యల స్థాయిలో కూడా ఎఫ్.పి.ఓ.లు ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేయబడి వుంటాయి. సభ్యులు పాలకవర్గ సభ్యులను ఎన్నుకొనడములో, నిర్ణయములు చేయడములో చురుకుగా పాల్గొంటూ, విధానములు ఏర్పరచుకొనడములో దిశ నిర్దేశించుకొనుటలో, ఎఫ్.పి.ఓ.ను ప్రజాస్వామ్య పద్దతిలో నియంత్రించెదరు. ఖచ్చితత్వము, పారదర్శకత మరియు జవాబుదారీతనము ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలనలో మూడు కీలకమైన అంశములు.

### సూత్రం 3 : సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం

ఎఫ్.పి.ఓ. దిగువ చెప్పిన విధముగా న్యాయ పద్దతిలో పాటించవలెనని తెలుపుతున్నది. ఎఫ్.పి.ఓకు లాభం వచ్చినట్లయితే అందరు భాగం పంచుకొంటారు. ఒకవేళ నష్టం వచ్చినట్లయితే ఎఫ్.పి.ఓ సభ్యులపై ఎక్కువ భారం పడకుండా నష్ట నివారణ చర్యలను చేపట్టాలి. కనుక ఈ సూత్రం మిగులులో కొంతభాగం ఎఫ్.పి.ఓ ఉమ్మడి ఆస్థిగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నది. ఆ మొత్తమును వేరుగా రిజర్వు గా వుంచుకొని ఎఫ్.పి.ఓ వ్యాపార పరిరక్షణకు ఉపయోగించుకోవాలి. మిగులులో కొంతభాగం విభజించ సాధ్యము కానిది. మరికొంత భాగమును రెండు విధములుగా వినియోగించవచ్చును.

(1) సభ్యులు సేవలు ఉపయోగించుకొనడం వలన ఎఫ్.పి.ఓ. లాభం సంపాదించును. కనుక సభ్యులు తమ వాటాధనం మరియు డిపాజిట్లుపై వడ్డీకి అదనముగా సభ్యత్వ భాధ్యతలను వహిస్తూ సమర్ధవంతముగా ఎఫ్.పి.ఓ.తో ఉపయోగించుకున్నసేవల నిష్పత్తిలో ప్రయోజనమును పొందవచ్చును. ఉదాహరణకు డైరీ ఎఫ్.పి.ఓ.లో ఒక సభ్యుడు సంవత్సరమునకు 300 లీటర్ల పాలు సరఫరా చేస్తాడు మరియు ఇతర సేవలను ఉపయోగించుకున్నాడు, ఇంకొక సభ్యుడు కూడా 300 లీటర్ల పాలు సరఫరా చేసాడు, కానీ ఇతర సేవలు ఉపయోగించుకొనలేదు. మరి ఇద్దరు ఎఫ్.పి.ఓ. నుండి సమానముగా ప్రయోజనమును పొందగలరా? లేదు, ఎఫ్.పి.ఓ. ఎక్కువ సేవలు ఉపయోగించుకొన్న సభ్యులనుండి లాభము పొందింది. కనుక మొదటి సభ్యుడు రెండవ సభ్యుని కంటే ఎక్కువ ప్రయోజనమును పొందవలెను.

2) మిగులులో కొంత భాగమును సభ్యులు ఆమోదించిన ఇతర కార్యక్రమములు కొరకు వినియోగించవచ్చును. వీటిని విద్యా సంస్థలు, ఆరోగ్యసేవల వంటి ఉమ్మడి సేవలకు వెచ్చించవచ్చును. ఈ విధముగా చేయుటవలన అందరి సభ్యులకు ప్రయోజనం చేకూరును. ఎందుకంటే మిగులు ఏర్పడటానికి అందరూ పాలు పంచుకున్నారు. ఈవిధముగా చేయడం వలన ఒక సభ్యుని ఖర్చుతో వేరొక సభ్యుడు లాభం పొందకుండా నివారించవచ్చును.

## సూత్రం 4 : స్వయం ప్రతిపత్తి మరియు స్వతంత్రత

సహకార సంఘములకు తమను తాము పరిపాలించుకొనుటకు స్వతంత్రముగా వ్యవహరించే స్వేచ్ఛ వున్నది. తమ కార్యక్రమములను నియంత్రించుకొనుటకు, సొంత నియమములను రూపొందించుకొనవచ్చును. ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, మార్కెట్ సంస్థలు, సాంకేతక సంస్థలతో ఒప్పందములు కుదుర్చుకోవచ్చు, అంటే సహకార సంఘముల స్వతంత్ర ప్రతిపత్తి, స్వేచ్ఛకు భంగం కలుగకుండా వాటిని అమలు చేయవచ్చును.

## సూత్రం 5 : విద్య,శిక్షణ మరియు సమాచారం

సహకార సంఘములు తమతో కలసి పని చేసే సభ్యులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది మరియు ఇతరులు, సంఘ కార్యక్రమములు, వాటి అవసరం గురించి తెలిసికొని ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకొరకు నిరంతర విద్య, శిక్షణా కార్యక్రమముల నిర్వహణ, కరపత్రములు, బ్రోచర్స్, పోస్టర్స్, వీడియోలు మరియు ఇతర సమాచార సాధనముల ద్వారా సమాచారం పంచుకొనుట జరగాలి. ఈ సూత్రము సహకార సంఘములు సాధారణ ప్రజలు మరియు ముఖ్యముగా యువత, నాయకులకు, సంఘ నిర్మాణము, సంఘం కలిగించే ప్రయోజనముల గురించి అవగాహన కల్పించాలని ఆశిస్తున్నది. సహకార సంఘాలకు మార్కెట్‌లో సముచిత స్థానం వుండాలి. వారు వ్యాపారం ద్వారా చేసే కృషి, విధాన రూపకర్తలకు ఇతరులకు అర్థం అయ్యేలా చెయ్యాలి.

## సూత్రం 6 : సహకార సంఘముల మధ్య సహకారం

అనారోగ్య మార్కెట్ పోటీ ద్వారా కేవలం కొంతమంది వ్యక్తిగత సంపద పెంచేకన్నా సహకార సంఘములు ఇతర సహకార సంఘములతో సహకరించుకుంటూ ఎక్కువ మంది సంపద పెరిగేలా చేయవచ్చును. సభ్యులు తమ సంఘ చర్యల వలనే కాకుండా ఇతర సంఘములతో కలసి చేసే వ్యాపార కార్యక్రమముల ప్రభావం వలన కూడా ప్రయోజనము పొందవచ్చును. కలసి పని చేయడం వలన సహకార సంఘములు అవగాహన, స్థిరత్వం పెంచడానికి కావలసిన నైపుణ్యం, స్థాయి, ప్రభావం పొందవచ్చును. ముఖ్యముగా స్థిర ఖర్చులు మరియు వనరులను పంచుకొనవచ్చును. ఒక సహకార సంఘంతన సభ్యుల అన్ని అవసరములను తీర్చలేదు, ఇటువంటి సందర్భములలో సహకార సంఘములు మండల స్థాయి, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఎఫ్.పి.ఓలతో కలసి పని చేయవచ్చును. ఉదాహరణకు మిగులు నిధులు కలిగిన సహకార సంఘం వాటిని అవసరమైన ఇంకొక సంఘమునకు అప్పుగా అందచేయవచ్చును, అదేవిధముగా ఒక సంఘం చాలినంత ధాన్య విత్తనము తయారుచేసి, ధాన్య విత్తనం అధిక డిమాండ్ కల మరొక సంఘ సభ్యులకు సరఫరా చేయవచ్చును.

## సూత్రం 7: సామాజిక స్పృహ

సహకార సంఘములు తమ సమాజమునకు హాని కలిగించే విధముగా పని చేయరాదు. ఈ సూత్రం పర్యావరణ సమతౌల్యం, సాంఘిక న్యాయం, ఆర్థిక పరిరక్షణ కాపాడేలా పని చేయడం సహకార సంఘముల భాద్యత అని తెలియజేయుచున్నది. ఉదాహరణకు సహకార సంఘము అధిక పరిమాణములో పురుగు మందులను సేకరించి సభ్యులకు సరఫరా చేసినచో దాని చెడు ప్రభావం పర్యావరణంపై ఉండును. అదే విధముగా నీటిస్థాయి ఆందోళన కలిగించే స్థాయిలో వున్నప్పుడు సహకార సంఘములు బోర్‌వెల్ కొరకు ఋణములు మంజూరు చేసిన అది సమాజముపై ప్రభావం చూపుతుంది. కనుక సహకార సంఘములు ఈ సూత్రమును దృష్టిలో పెట్టుకొని తగు రీతిలో విధానములను రూపొందించవలెను.

# ముగింపు పరీక్ష

దయచేసి ఈ పుస్తకము ప్రారంభములో ఎఫ్.పి.ఓ-పరిచయం మరియు ఆవశ్యకత గురించి కొన్ని ప్రాథమిక ప్రశ్నలకు మనం సమాధానం చెప్పడం జరిగినది. ఇప్పుడు మనం ఈ పుస్తకం చివరి దశకు వచ్చాము. కాబట్టి దీని ముగింపు పరీక్ష క్రింద ఇవ్వబడినది. దీని ఉద్దేశ్యం ఈ పుస్తకములోని విషయాంశములను పూర్తిగా తెలికొన్న తరువాత మనం పొందిన అవగాహనను అంచనా వేసికొనుట మాత్రమే.

కనుక ఇప్పుడు మన అవగాహన ఆధారముగా కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుదాం.

1. ఎఫ్.పి.ఓ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. ఎఫ్.పి.ఓల వలన కలిగే ప్రయోజనములు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

3. ఎఫ్.పి.ఓ ముఖ్య లక్షణములు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

4. ఏ విధముగా ఎఫ్.పి.ఓలు తమ స్వతంత్రత మరియు స్వయం ప్రతిపత్తిని నిలబెట్టుకొనగలవు?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

5. ఎఫ్.పి.ఓలలో ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రణ ఏ విధముగా అమలు చేయవచ్చు?

..........................................................................................................

..........................................................................................................

## ఈ పుస్తకము నుంచి చేపట్టవలసిన చర్యలు

### ఎఫ్.పి.ఓ : పరిచయము మరియు ఆవశ్యకత

ఈ పుస్తకము నుండి మీరు నేర్చుకున్న విషయాలతో మీ ఎఫ్.పి.ఓలో చేపట్టదలచిన చర్యలు ఏమిటి? ఈ క్రింద వ్రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

# నోట్సు

# నోట్సు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

# నోట్సు

# నోట్సు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## వ్యాపార సంస్థ

ఉత్పత్తికి ముందు, ఉత్పత్తి సమయములో మరియు ఉత్పత్తి తరువాత అవసరములకు సంబంధించిన కార్యక్రమములలో నిమగ్నమై ఉండును



## స్వతంత్ర మరియు స్వయం ప్రతిపత్తి గల సంస్థ

రైతులు స్వంతముగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు వ్యాపార సంస్థ



## చట్టబద్ధమైన సంస్థ

సిబ్బంది మరియు పద్ధతులు కలిగిన రిజిస్టరైన సంస్థ




# రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖ్య లక్షణములు



## సభ్యుల యాజమాన్యముతో నడిచే సంస్థ

సభ్యులే యజమానులు మరియు నియంత్రణదారులు



## సభ్యుల నుండి మూలధనము సేకరించే సంస్థ

సభ్యులు మూలధనమును సమకూర్చుతారు



## స్వయం పరిపాలనతో నడిచే సంస్థ

సభ్యుల నుండి, సభ్యులచే ఎన్నుకొనబడిన పాలక వర్గము, సభ్యులకు జవాబుదారీగా పరిపాలన చేస్తారు



## ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రణ

ఒక సభ్యునికి ఒక ఓటు




## ఏపిమాస్

ఏపిమాస్ జాతీయ స్థాయిలో పటిష్టమైన సహకార విలువలు, సహకార సూత్రాలు, స్వయం సహాయం, స్వయం ప్రతిపత్తి, పరస్పర ప్రయోజనమే లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్న స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరియు ఇతర స్వయం సహాయక సంస్థలను బలోపేతం చేస్తూ, పూర్తిగా సభ్యుల ఆధీనంలో, సభ్యుల యాజమాన్యంతో, సభ్యుల నియంత్రణలో పనిచేసే రీతిలో వాటిని తీర్చిదిద్దడం పైన పనిచేస్తూ, వాటి సాధికారతకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ.



# జాగృతి-పరిచయం మరియు ఆవశ్యకత




**ఏపిమాస్ ఏర్పాటుచేసిన ఎఫ్.పి.ఓ. ఇంక్యుబేషన్ సెంటర్** రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఓ.) ల ఏర్పాటుతో పాటు, వాటిని సమర్ధవంతమైన, సుస్థిరమైన రీతిలో వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దడం కోసం అవసరమైన సేవలన్నింటిని ఒకేచోట అందించే కేంద్రం. వివిధ ఎఫ్.పి.ఓ.లు, వాటిని ప్రోత్సహించే సంస్థల భాగస్వామ్యంతో ఈ సేవలు అందిస్తుంది. ప్రణాళికల రూపకల్పన, చట్టబద్ధ నియమాలను పాటించుట, సంస్థాగత నిర్వహణ, పరిపాలన, యాజమాన్యం, సంస్థల సామర్థ్యముల పెంపుదల మొదలగు సంస్థాగత సేవలు అందిస్తుంది. అదేక్రమంలో, ఎఫ్.పి.ఓ.ల వ్యాపారవకాశాల వృద్ధికి కావాలసిన ఆర్థికపరమైన అనుసంధానములు, మార్కెటింగ్ మద్దతు మరియు సాంకేతిక సాయం వంటి సేవలను కూడా అందిస్తుంది.

సహకరించినవారు

DGRV

ప్రచురణకర్త

apmas